Follow: @ANNTELUGU


06-03-2025

ANN తెలుగు

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 94 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఫైనల్లో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్

**సెమీస్‌లో సౌతాఫ్రికా చిత్తు.. కివీస్ విజయంతో**

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఫైనల్ ప్రత్యర్థి ఎవరో తేలిపోయింది. అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ టైటిల్ పోరుకు దూసుకొచ్చింది. బుధవారం (మార్చి 5) లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో జరిగిన సెమీస్ లో దక్షిణాఫ్రికాను కివీస్ చిత్తు చేసింది. ఐసీసీ నాకౌట్ మ్యాచ్ ల్లో మరోసారి సఫారీ జట్టును బ్యాడ్ లక్ వెంటాడింది. ఆ జట్టు 50 పరుగుల తేడాతో చిత్తయింది. ఆదివారం (మార్చి 9) భారత్, న్యూజిలాండ్ ఫైనల్ జరుగుతుంది.

వివరాలు 8లో

**టాప్ న్యూస్**

### కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ



- పవన్ జీవితంలో ఒకేసారి ఎమ్మెల్యే అయ్యాడు
- పవన్‌కల్యాణ్ పై వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

02

### కేంద్రంపై సౌత్ సైరన్..



- స్టాలిన్ సారథ్యంలో 56 పార్టీల కీలక భేటీ
- వార్ షురూ
- దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో ఓ సంయుక్త కమిటీ

03

### కేంద్ర కేబినెట్ లో కీలక నిర్ణయాలు



- రైతులకు మరో కొత్త పథకం
- ప్రదాని మోదీ అధ్యక్షతన కీలక సమావేశం

03



### ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

- ఖరారు చేసిన జనసేన
- నామినేషన్‌కు సిద్ధం కావాలన్న పవన్

వివరాలు 2లో



### అమెరికాలో కాల్పులు.. తెలంగాణ విద్యార్థి మృతి..

- రంగారెడ్డి జిల్లా కేశంపేటకు చెందిన ప్రవీణ్
- ఉన్నత చదువుల కోసం యూఎస్‌కు వెళ్లిన ప్రవీణ్
- మిల్వాంకివిస్కాన్సిన్ సిటీలో నివాసం

వివరాలు 3లో



### నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై నిర్ణయాలు
- టూరిజం పాలసీకి ఆమోదం పలికే ఛాన్స్

వివరాలు 2లో




### బీసీలకు రాజ్యాధికారం సాధిస్తాం

- నన్ను బహిష్కరించినా బీసీల ఉద్యమం ఆగదు
- తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

వివరాలు 3లో

# దుమ్మురేపిన బీజేపీ



## పట్టం కట్టిన పట్టభద్రులు


మొదటి నుంచి ఆధిక్యంలో అంజిరెడ్డి

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబుల్ విక్టరీ**

ఉత్తర తెలంగాణ లో తిరుగులేని హవా..ఫలించిన క్యాడర్ శ్రమ

ఫలితాలపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ హర్షం

రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు.. ఖంగుతిన్న కాంగ్రెస్



**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ దుమ్మురేపింది. టీచర్లే కాదు పట్టభద్రులు కూడా పట్టం కట్టారు. కాంగ్రెస్ గట్టిపోటీనిచ్చినా కమలం జోరు ముందు బొక్కబోర్లా పడింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబుల్ విక్టరీ సాధించింది. ఉత్తర తెలంగాణ లో తిరుగులేని హవా సాధించింది. బీజేపీ క్యాడర్ శ్రమ ఫలించి అంజిరెడ్డి అద్భుత విజయం అందుకున్నారు. బీజేపీ విజయంతో రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు నెలకొనగా, ప్రధాని మోదీ రాష్ట్ర నేతలను అభినందించారు**

**హైదరాబాద్ మహా:** కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. 53 మందికి 16,000 లోపే ఓట్లు రావడంతో అంజిరెడ్డి విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి విజయంతో బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకుంటున్నారు. మూడు రోజుల పాటు ఉత్కంఠగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో మొదటి నుంచి బీజేపీ లీడ్ లో కొనసాగింది.

మిగతా 2లో


# ఎమ్మెల్సీలుగా వేం నరేందర్ రెడ్డి, అద్దంకి

**దాదాపు పేర్లు ఫైనల్.. సీఎంతో సమావేశమైన కోర్ కమిటీ**

లెక్క ప్రకారం కాంగ్రెస్ కు నాలుగు స్థానాలు..ఒక స్థానం గట్టిగా కోరుతున్న సీపీఐ

బిసి కోటాలో మధుయాష్కీ, అంజన్ కుమార్ యాదవ్, వీహెచ్ పేర్ల పరిశీలన

రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్





**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ పార్టీలో కసరత్తు జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి సంఖ్యా బలం ఆధారంగా నాలుగు స్థానాలు దక్కనుండగా, ఒక స్థానాన్ని సీపీఐ గట్టిగా కోరుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ సీటు ఇవ్వడానికి ఇప్పటికే కోర్ కమిటీలో ఏకాభిప్రాయం రాగా, గతంలో పలు అవకాశాలు చేజారిన అద్దంకి దయాకర్ పేరు కూడా ఫైనల్ అయినట్లు చెబుతున్నారు. బీసీలలో ఎమ్మెల్సీ కోటాకు పోటీ నెలకొనగా, ఏకాభిప్రాయ సాధనకు నేతలు ప్రయత్నించాలని భావిస్తున్నట్లు సమాచారం. మధుయాష్కీ, అంజన్ కుమార్ యాదవ్, వీహెచ్, జైపాల్ తో పాటు పలువురు నేతలు ఈ సీటు ఆశిస్తున్నారు. మైనారిటీ, బంజారా నేతలు కూడా ఈ సీటుపై ఆశలు పెట్టుకున్నా.. ఫైనల్ గా హైకమాండ్ ఏం నిర్ణయం చేస్తుందో చూడాలి.

### గంటపాటు కోర్ కమిటీ చర్చ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు పాటు అక్కడే ఉండే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి.

మిగతా 2లో



### పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పీఏసీ

- త్వరలో సంస్థాగత కమిటీలు పూర్తి.. యాక్టర్స్ తెలుసు.. వర్కర్లు తెలుసు
- నా పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు
- సమీక్షా సమావేశాల్లో ఎఐసిసి ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్
- మూడు గ్రూపులుగా నేతలు.. సమన్వయంతో ముందుకు

03

# ఎమ్మెల్సీ ఛాంపియన్ ట్రోఫీ బీజేపీదే

**ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు గుణపాఠమిది**

హిందూ సమాజమంతా కాంగ్రెస్ కు ఇచ్చిన "రంజాన్" గిఫ్ట్ ఈ తీర్పు

బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్..కాంగ్రెస్ చెంప చెల్లుమన్పించారు

కాంగ్రెస్ పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం.. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో అంబురాన్నింటిన సంబురాలు

కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్న సంజయ్

**మహా :** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని బీజేపీ టీమ్ విజయం సాధించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు.

మిగతా 2లో



### మంత్రి కొండా సురేఖపై సోనియా ప్రశంసలు

- 42 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీయమంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు

వివరాలు 3లో

# గోదావరి జలాలతో ఖమ్మం పులకింత

తెలంగాణ సాగునీటి ప్రగతికి సీతారామా మైలురాయి



భద్రాచల రామయ్య సన్నిధిలో ప్రవహించే గోదావరి, ఖమ్మం భూములను సస్యశ్యామలం చేసే మహా ప్రక్రియకు నాంది పలికింది. రైతుల కృషి, ప్రభుత్వ పట్టుదల, గోదావరి జలసిరి కలసి మట్టికి కొత్త జీవం పోశాయి. ఎన్నో దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూసిన ఖమ్మం జిల్లా రైతులకు, సీతారామ ప్రాజెక్టు రూపంలో నూతన ప్రబంధం రాశారు. భద్రాద్రి క్షేత్రం వద్ద నుంచి గోదావరి జలాలు సాగర్ లింక్ కెనాల్ ద్వారా ఖమ్మం జిల్లాలోని పొలాలను పచ్చగా మార్చిన వైనం చరిత్రగా నిలిచింది. రైతుల త్యాగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాదాభివందనలు తెలియజేయడం, ప్రభుత్వ యత్నాలతో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడం ఈ ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలిచింది.

వివరాలు 2లో

# దుమ్మురేపిన బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

కాగా ఈ నియోజక వర్గంలో అత్యధికంగా 56 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి.

కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి , బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ ఉంటుందని భావించినప్పటికీ కాంగ్రెస్, బీజేపీల మధ్యే నువ్వా నేనా అన్నట్లు పోటీ సాగింది. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టి పోటీ ఇచ్చి సత్తా చాటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియోజక వర్గంలో మూడు సభల్లో పాల్గొన్నప్పటికీ అధికారపార్టీ విజయం సాధించలేకపోయింది. కాగా టీచర్లతో పాటు పట్టభద్రుల స్థానంలోనూ బీజేపీ అభ్యర్థులే విజయం సాధించారు. మొదటి ప్రయార్టీ ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో సెకండ్ ప్రయార్టీ ఓట్ల లెక్కింపు చేపట్టారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి మధ్య పోటీ రౌండ్ రౌండ్‌కు టెన్షన్ పెట్టించింది. అయితే రెండో ప్రయార్టీ ఓట్ల లెక్కింపులోనూ ఈ ఇద్దరిలో గెలుపు కోసం నిర్ధారించిన 1,11,672 ఓట్ల సంఖ్యను అభ్యర్థులు చేరుకోలేకపోయారు. దీంతో మొత్తం పోటీ చేసిన 56 మంది అభ్యర్థుల్లో సాయంత్రం 4 గంటల వరకు 52 మందిని ఎలిమినేట్ చేశారు. ఆ తర్వాత బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, మరో అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావును కూడా ఎలిమినేట్ చేశారు. దీంతో అంజిరెడ్డి, నరేందర్‌రెడ్డి మినహా మిగతా వారంతా ఎలిమినేట్ అయ్యారు. వారి ఓట్లను అంజిరెడ్డి, నరేందర్‌రెడ్డికి బదలాయించారు. దీంతో అంజిరెడ్డి విజయం ఖాయమైంది.

# గోదావరి జలాలతో ఖమ్మం పులకింత



**ఖమ్మం – మహా:** తెలంగాణ వ్యవసాయాభివృద్ధికి సారథ్యం వహిస్తున్న సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మరో ఘన విజయాన్ని నమోదు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోబా నగర్ వద్ద సాగర్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాల విడుదల ఘనంగా జరిగింది. ఈ అద్భుత ఘట్టాన్ని పురస్కరించుకుని, రైతుల త్యాగానికి గుర్తుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాదాభివందనాలు చేశారు. "ఈ గోదావరి జలాలు వృథా కాకుండా, తెలంగాణ రైతన్నల భూములను చేలోకాలుగా మార్చాలి" అని మంత్రి అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విజయానికి రైతుల సహకారం ఎంత కీలకమో, ఈ ప్రాజెక్టు మరోసారి రుజువు చేసిందని స్పష్టం చేశారు.

**సీతారామ ప్రాజెక్టు విజయానికి రైతుల సహకారం కీలకం**

ప్రతి మహత్తర సాగునీటి ప్రాజెక్టు వెనుక రైతుల త్యాగం, వారి సహకారమే ఉంటాయి. సీతారామ ప్రాజెక్టు కోసం తమ భూములను త్యాగం చేసిన రైతులను సత్కరించాలన్న నిబద్ధతతో మంత్రి తుమ్మల ముందుకు వచ్చారు. "ఈ భూములే లక్షల మందికి బతుకుతెరువు కావాలి. రైతుల త్యాగాన్ని ఎప్పటికీ మరిచిపోం" అని హృదయపూర్వకంగా వ్యాఖ్యానించారు. రైతుల సేవలకు గౌరవసూచకంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు పునరావాస, పునరుద్ధరణ పథకాలు మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

**సాగర్ లింక్ కెనాల్ ద్వారా సాగునీటి విస్తరణ**

సీతారామ ప్రాజెక్టు ప్రాథమికంగా జూలూరుపాడు నుంచి టన్నెల్ ద్వారా గోదావరి జలాలను తరలించేలా పూర్వ ప్రణాళికలు ఉండగా, ప్రస్తుతం సాగర్ లింక్ కెనాల్ ద్వారా మరింత విస్తృతంగా వైరా, సత్తుపల్లి ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు మార్గం సుగమం అయింది. ఈ ప్రాజెక్టులో కీలకంగా మారిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ అనుసంధానం, సాగునీటి ప్రణాళికలో కీలక మార్పును సూచించింది. ఆఖరి ఆయకట్టుకు కూడా నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించామని మంత్రి తుమ్మల వెల్లడించారు.

**ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు అనుసంధానం**

ప్రస్తుతం ములకలపల్లి మండలం పూసుగూడెం, కమలాపురం పంప్ హౌస్‌ల ద్వారా ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. ఈ నీరు 100 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఖమ్మం జిల్లా ఏన్కూరులో సాగర్ కాలువలో కలిసింది. పూసుగూడెం 2వ ఎత్తిపోతల ద్వారా ఆరున్నర గంటల మోటార్ నడిపితే 305 టీఎంసీ నీరు దిగువకు చేరింది. కమలాపురం పంప్ హౌస్ 3 ద్వారా 30 టీఎంసీ నీరు ఏన్కూరు లింక్ కెనాల్‌కు మళ్లించారు. దీంతో గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు అనుసంధానం చేయడం సుసాధ్యమైంది.

**సీతారామ ప్రాజెక్టు – తెలంగాణ సాగునీటి భవిష్యత్తుకు పట్టం**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2016లో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు, దాదాపు రూ. 7,000 కోట్ల అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు, మహబూబాబాద్ జిల్లాల్లో 9 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపకల్పన చేయబడింది. 2024 ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూసుగూడెం వద్ద ఎత్తిపోతల ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాగర్ లింక్ కెనాల్ నిర్మాణానికి పునాదులు వేశారు. గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగర్ లింక్ కెనాల్‌లో కలిపి, ఖమ్మం జిల్లాలో సాగునీటి విస్తరణకు కొత్త మార్గం ఏర్పరిచారు. ఈ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి, వేంసూరు, ఏన్కూరు, జూలూరుపాడు మండలాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మార్గం సిద్ధమైంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి నీటి విడుదల చేశారు.

**తుమ్మల కృషి – తెలంగాణ సాగునీటి విప్లవానికి మార్గదర్శి**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చేసిన కృషిని అధికారులు అభినందించారు. దీర్ఘకాలిక ప్రణాళికలు, రైతుల అభివృద్ధి, సాగునీటి విస్తరణకు చేసిన కృషి, ఈ ప్రాజెక్టును విజయవంతం చేసిందని విశ్లేషకులు పేర్కొన్నారు. "ఈ గోదావరి జలాలు రైతుల కలలు సాకారం చేసేలా ప్రవహించాలి" అంటూ మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేయడం కోసం కృషి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.

**తెలంగాణకు సాగునీటి భరోసా – సీతారామ ప్రాజెక్టు సాక్ష్యం**

తెలంగాణ రైతులకు సాగునీరు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు ఈ లక్ష్య సాధనలో కీలక మైలురాయి. భవిష్యత్తులో మరిన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలను వ్యవసాయాభివృద్ధిలో ముందుండేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. రైతుల సమృద్ధి, సాగునీటి భద్రతకే ఈ ప్రాజెక్టు ప్రతీకగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. తెలంగాణ రైతన్నల చిరునవ్వే ప్రభుత్వానికి నిజమైన విజయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌కు ఎక్కువ..
# ఎమ్మెల్యేకు తక్కువ

### పవన్ జీవితంలో ఒకేసారి ఎమ్మెల్యే అయ్యాడు
### పవన్‌కల్యాణ్ పై వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు





**అమరావతి, మహా :** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పవన్ జీవితంలో ఒకేసారి ఎమ్మెల్యే అయ్యాడని, ఆయన తీరును చూస్తుంటే కార్పొరేటర్ కు ఎక్కువ.. ఎమ్మెల్యే కు తక్కువ అంటూ వ్యాఖ్యనించారు. వైసీపీ హయాంలో చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఇచ్చాం. టీడీపీ సభ్యులు ఐదుగురు పక్కన కూర్చుంటాం అన్నారని, 10 మంది టీడీపీ ఎమ్మెల్యేలను లాగేద్దాం అన్నారని, అయితే తాను వ్యతిరేకించి చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా నేనే ఇచ్చానని స్పష్టం చేశారు. ఇంతమంది సభ్యులుంటేనే ప్రతిపక్ష హోదా అనేది ఎక్కడా లేదని పేర్కొన్నారు. ఎక్కడైనా ప్రభుత్వంలో అధికార పక్షం, ప్రతిపక్షం అనేవి రెండూ ఉంటాయని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడూ అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ మీరే చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు.

## అమెరికాలో కాల్పులు
### తెలంగాణ విద్యార్థి మృతి

**మహా :** అమెరికాలో కేశంపేటకు చెందిన విద్యార్థిని కాల్చి చంపారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట గ్రామానికి చెందిన గంప ప్రవీణ్ (27) మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రవీణ్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అమెరికాలోని మిల్వాంకివిస్కాన్సిన్ సిటీలో నివాసం ఉంటూ అక్కడ ఎంఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. పార్ట్ టైం స్టోర్ లో జాబ్ చేసేవాడు. ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి దగ్గర్లోని బీచ్ వద్ద గన్ తో కాల్చి చంపారు. ప్రవీణ్ హత్య వార్తతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# ఎమ్మెల్సీలుగా వేం నరేందర్ రెడ్డి, అద్దంకి





(మొదటిపేజీ తరువాయి)

ప్రధానంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కొనసాగుతున్న కసరత్తులో భాగంగా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్ రెడ్డి వద్ద సమావేశమైన కోర్ కమిటీ అభ్యర్థుల ఎంపిక కోసం అనుసరించాల్సిన విధి విధానాలపై దాదాపు గంట పాటు చర్చ కొనసాగింది. మరొకసారి సమావేశమై విధివిధానాలతో పాటు ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న నాయకుల జాబితాపై కూడా పరిశీలించనున్నారు. విధి విధానాలకు లోబడి ఉన్న ఆశావహుల జాబితాను సిద్ధం చేయనున్నారు. ఆ తర్వాత ఆయా నాయకులు పార్టీ చేసిన సేవలు ఎంత కాలం నుంచి పార్టీలో ఉన్నారు. తదితర అంశాలను పరిశీలిస్తారు. అర్హులైన వారిని సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించే విధంగా జాబితాను సిద్ధం చేసి ఏఐసీసీకి నివేదిస్తారు.

**తుదిరూపంపై కసరత్తు**

ముఖ్యమంత్రితో కూడిన కోర్ కమిటీ నివేదించిన జాబితాను ఏఐసీసీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో నాలుగు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఆ నాలుగింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందా లేదా అందులో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి ఇస్తుందా అన్నది ఏఐసీసీ పెద్దలు తేల్చాల్సి ఉంది. వీటన్నిదృష్టిలో పెట్టుకుని ఈ నెల 7, 8 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపిక తుది రూపానికి వచ్చే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ఢిల్లీకి కీలక నేతలు**

ఈ నెల 7,8 తేదీలలో ముఖ్యమంత్రి ఢిల్లీలోనే ఉంటుండడంతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోర్ కమిటీ అందుబాటులో ఉండడం వల్ల ఏఐసీసీతో చర్చించి అభ్యర్థులు ఎంపికపై తుది నిర్ణయానికి వచ్చేందుకు అవకాశం ఉంటుందని పీసీసీ వర్గాలు భావిస్తున్నాయి.



## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు
### ఖరారు చేసిన జనసేన
### నామినేషన్ కు సిద్ధం కావాలన్న పవన్

**అమరావతి :** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబు పేరును ఖరారు చేసింది. బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నాగబాబు పేరును కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. గత కొన్ని నెలలుగా నాగబాబుకు పదవులపై అనేక ఊహగానాలు వస్తుండడంతో వాటికి తెరదించుతూ జనసేన నాగబాబును ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పేరును ప్రతిపాదించింది. నామినేషన్ వేయాలని పవన్ సూచించారు. త్వరలో నాగబాబు కేబినెట్ మంత్రిగా బాధ్యతలు తీసుకోనున్నారు.

# ఎమ్మెల్సీ ఛాంపియన్ ట్రోఫీ బీజేపీదే

## ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్‌కు గుణపాఠమిది



(మొదటిపేజీ తరువాయి)

ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు. కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్ అన్నారు. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెప్పారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతోపాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించామన్నారు.

నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతోపాటు కార్యకర్తలు చేసిన పోరాటాలును గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మా కార్యకర్తలు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం, లాఠీదెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటలను గుర్తు చేసినం, మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం. మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉందన్నారు.

మొన్న ఛాంపియన్ ట్రోఫిలో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకున్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారన్నారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదు. మేం నయాపైసా ఖర్చు చేయలేదు. మా కార్యకర్తలే ఇంటింటికీ తిరిగారు. వారి కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళ్లుమన్పించారన్నారు. వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్థిని 3వ స్థానానికి పరిమితం చేశారన్నారు. మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించింది. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీదే. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలపు బీజేపీదే. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనరు. మా పోరాటాలు, జైళ్లు, తిన్న లాఠీదెబ్బలను గుర్తు చేసుకున్నరు. మా కార్యకర్తల తలలు పగిలి రక్తం చిందించిన సంఘటనలను, త్యాగాలను గుర్తు చేసుకుని ఓటరు మహాశయలు ఓటేసి ఆశీర్వదించారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెడతాం. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ యుద్ధం చేసేందుకు సిద్ధమవుతున్నం. ఇకనైనా కాంగ్రెస్ దిగిరావాలి. రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారు. వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.

బీజేపీ ఎక్కడైనా పైసలు పంచిందా.. మీరే చెప్పండి. కొందరు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విచ్చలవిడిగా డబ్బులు పంచారు. ఓటుకు రూ.5 వేల దాకా యూపీఐ ద్వారా పంపిణీ చేశారు. అవన్నీ బయటకు తీస్తాం. అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును పంచి ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలుద్దామనుకున్నరు. ఎవరినీ వదిలిపెట్టబోం. రాజకీయాలను కలుషితం చేసే వాళ్లను వదిలిపెట్టబోం. నిజాయితీగా కష్టపడే కార్యకర్తల పోరాటాలను, త్యాగాలకు విలువ లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ వాటా అధికం. కానీ వెనుకబడ్డ ఆదిలాబాద్ లో నిధులు ఎక్కువ ఖర్చు చేస్తోంది. దీనినేమంటారు? అట్లాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీసీ సమాజం, హిందూ సమాజం ఓట్లేసి గెలిపించింది. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ పార్టీ యావత్ హిందూ సమాజం ఈ తీర్పు ద్వారా "రంజాన్" గిఫ్ట్ ఇచ్చింది. పండుగ చేసుకోమని చెప్పింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని, బండి సంజయ్ ను ఓడించేందుకు ముస్లిం సంఘాలన్నీ ఏకమై 'బండి సంజయ్ కు గుణపాఠం చెబుదాం. అందరూ ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు ఓటేయాలని పిలుపునిచ్చింది. చివరకు ఏమైంది? వాళ్లంతా ఒకటైతే... హిందూ సమాజం కూడా ఏకమై బీజేపీ పక్షాన నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్ కు సవాల్ విసురుతున్నా... ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన ఉన్నారని భావిస్తే... తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. దమ్ముంటే వెంటనే ఎన్నికలు జరపాలి. బీజేపీ దమ్మేందో చూపిస్తామన్నారు.

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

### బీసీ కులగణన, ఎస్సీవర్గీకరణపై నిర్ణయాలు
### టూరిజం పాలసీకి ఆమోదం పలికే ఛాన్స్



**హైదరాబాద్, మహా:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనుంది. ఈ కేబినెట్ భేటిలో ప్రధానంగా ఎస్సీ వర్గీకరణపై కమిషన్ నివేదికకు ఆమోదం తెలుపనుంది. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడానికి అవసరమైన బిల్లులను ఆమోదిస్తారు. బీసీ గణనకు మరోసారి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో నమోదు చేసుకున్న వివరాలతో తుది గణనకు ఆమోదం తెలపనుంది. బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచే బిల్లుకు, రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేయనుంది. వీటితో పాటుగా బడ్జెట్ సమావేశాల తేదీలను అధికారికంగా ఖరారు చేస్తారు. ఏ రోజున ప్రారంభమయ్యేది, బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీలను తదితర వాటిని ఖరారు చేస్తారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించే గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. దీనితో పాటుగా టూరిజం పాలసీకి ఆమోదం తెలపనుంది.

## ఐటీ సెల్ హెడ్ ఒక వెదవ..
# అతనికి దిమాక్ లేదు

- బీసీ నాయకుల మీటింగ్‌కు బీసీ నాయకులను పిలవరా?
- మీడియా ఇంటర్వ్యూలలో మధుయాష్కి సంచలన కామెంట్స్



**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పలు ఛానళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్టీ తీరుపై ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. కాంగ్రెస్ లో రెడ్లపై ఎలాంటి చర్యలు ఉండవన్నారు. వాళ్లపై చర్యలు తీసుకోవాలంటే చాలా ధైర్యంగా ఉండాలన్నారు. క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే పార్టీ రూల్స్ పాటించడం లేదని ఫైర్ అయ్యారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై క్రమ శిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డి బహిరంగంగా ఆరోపణలు చేశాడన్నారు. క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. బీసీ నాయకుల మీటింగ్‌కు బీసీ నాయకులను పిలవరా? అని ప్రశ్నించారు. బీసీ మీటింగ్‌కు జానారెడ్డి, కేశవరావును ఎందుకు పిలిచారన్నారు. ఇటీవల కాంగ్రెస్ ట్విట్టర్ హ్యాండిల్ లో పెట్టిన పోల్ లో ఫామ్ హౌజ్ పాలనే కావాలంటూ మెజార్టీ ఓట్లు వచ్చిన విషయంపై సైతం మరో ఇంటర్వ్యూలో స్పందించారు మధుయాష్కి. కాంగ్రెస్ ఐటీ సెల్ హెడ్ ఒక వెదవ.. అతనికి దిమాక్ లేదంటూ సంచలన కామెంట్స్ చేశారు.

# బీసీలకు రాజ్యాధికారం సాధిస్తాం

## నన్ను బహిష్కరించినా బిసిల ఉద్యమం ఆగదు.. తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన షోకాజు నోటీసులు తీసుకున్న తాను బీసీలకు ఎందుకు రాజ్యాధికారం రాదో చూస్తానని కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొన్న బీసీవాదులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం దగ్గర ప్రతి ఒక్కరూ బానిసలుగా పడి ఉండాలని రేవంత్ రెడ్డి కోరుకున్నారని.. కానీ, తీన్మార్ మల్లన్న విషయంలో అది సాధ్యం కాదని అన్నారు. తనను పార్టీ నుంచి బహిష్కరించినంత మాత్రాన రాష్ట్రంలో బీసీల ఉద్యమం ఆగుతుందనే భ్రమ ఉంటే ప్రభుత్వ పెద్దలు ఆ భ్రమను తొలగించుకోవాలని హెచ్చరించారు. తాము వెనుకటి బీసీలం కాదని.. ఆధునీకరించుకుని, ఆలోచన మెరుగుపరుచుకుని వచ్చిన మలిదశ బీసీ ఉద్యమకారులమని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణనలో తప్పులు దొర్లాయని.. సర్వే రిపోర్టు చిత్తు కాగితంతో సమానమని అన్నారు. బీసీలు, ప్రజలను మోసం చేసేందుకు చేపట్టిన సర్వే రిపోర్టు చిత్తు కాగితమనే తాను తగులబెట్టానని క్లారిటీ ఇచ్చారు. బీసీకు న్యాయం జరగాలని కోరి తగులబెట్టడం తప్పు అయితే.. ఆ తప్పును తాను వెయ్యి సార్లు చేస్తానని అన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచే కులగణన చేయబోతున్నాం, తమ జన్మలు సార్థకం అయ్యాయంటూ ప్రభుత్వ పెద్దలు డైలాగులు కొట్టారని.. సర్వేను తప్పుదోవ పట్టించారని తీన్మార్ మల్లన్న ఆరోపించారు. బీసీలకు నిజంగా న్యాయం చేయాలని ఉంటే.. సర్వే ప్రారంభమైన తొలిరోజే సీఎం ఆయన ఇంట్లో, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి వారి ఇళ్లలో సర్వేలో పాల్గొని అందరికీ ఆదర్శంగా ఉండేలా చూపించే వాళ్లని కామెంట్ చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అవేమి జరగలేదని ధ్వజమెత్తారు

**తూతూమంత్రంగా**

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సకల జనుల సర్వేకు విపరీతమైన స్పందన వచ్చిందన్నారు. దుబాయ్, బొంబాయి, ఇతర దేశాలకు వలస వెళ్లిన వాళ్లు సైతం సర్వేలో పాల్గొన్నారని తీన్మార్ మల్లన్న అన్నారు. కానీ, నేటి ప్రభుత్వం తూతూమంత్రంగా సమగ్ర సర్వే చేపట్టిందని ఆరోపించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉన్న నాయకుడు కులగణనపై నిత్యం మానిటరింగ్ చేయాలని.. కానీ, సీఎం రేవంత్ రెడ్డి సర్వే ముగిశాక సమీక్ష చేపట్టారని ఫైర్ అయ్యారు. సమగ్ర సర్వేలో బీసీల లెక్కను తక్కువ చూపారంటూ రిపోర్టు తప్పని తాను తగులబెడితే.. ప్రభుత్వం మళ్లీ రీసర్వే ఎందుకు చేపట్టిందో చెప్పాలని ప్రశ్నించారు. 3.54 లక్షల ఇళ్లలో సర్వే జరగలేదని.. మరో 16 లక్షల మంది సర్వేలో ఎంట్రీ కావాలని సర్కార్ లెక్కలు చెప్పిందని, కానీ ఆ సంఖ్యను ప్రభుత్వం ఏ ప్రాతిపదికన తీసుకుందో అర్థం కావడం లేదన్నారు. ఇది కేవలం ఈడబ్ల్యూఎస్‌ను రక్షించుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి వేసిన పెద్ద ఎత్తుగడ అని తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. తనలాంటి వాళ్లు కాంగ్రెస్ పార్టీలో ఉంటే సీఎం రేవంత్ రెడ్డికి నచ్చదని.. ప్రభుత్వంలో బీసీలకు జరుగుతోన్న అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నాననే పార్టీ నుంచి సస్పెండ్ చేయించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో గటిక విజయ్ కుమార్, వట్టె జానయ్య యాదవ్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పీఏసీ

త్వరలో సంస్థాగత కమిటీలు పూర్తి.. యాక్టర్స్ తెలుసు.. వర్కర్లు తెలుసు
నా పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు
సమీక్షా సమావేశాల్లో ఏఐసిసి ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్
మూడు గ్రూపులుగా నేతలు.. సమన్వయంతో ముందుకు



**హైదరాబాద్, మహా:** పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలు ఏర్పాటుచేసి, సమన్వయం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్దామని ఏఐసిసి ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో గాంధీభవన్ లో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు. త్వరలోనే కమిటీల ఎంపిక పూర్తి చేస్తామన్నారు.

**మూడు గ్రూపులుగా నేతలు**

రాష్ట్రంలో పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాల్లో కొత్త పాత లీడర్లతో ఓవర్ లోడ్ అయింది. చేతిలో చిక్కనంత మంది నేతలు ఉండటంతో సొంత నేతలే ఒకరిపై మరొకరు కత్తులు దూసుకుంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలు ప్రత్యర్థులకు ఆయుధాలుగా మారుతున్నాయి. ఇక ఈ పరిస్థితికి చెక్ పెట్టకుండా పార్టీకి నష్టం తప్పదని గ్రహించిన అధిష్టానం పార్టీ నేతలను మూడు గ్రూపులుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న వాళ్లు ఒక గ్రూప్ గా, ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లను మరొక గ్రూప్ గా, పార్టీ అధికారంలోకి వచ్చాక కండువా కప్పుకున్న వారిని మరో గ్రూప్ గా విభజించాలని మీనాక్షి నటరాజన్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో ఈ కేటగిరిల వారీగా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా నేతలకు పార్టీకి మధ్య దూరం తగ్గించవచ్చనేది మీనాక్షి నటరాజన్ కొత్త ఫార్ములాను రూపొందించే యోచనలో ఉంది.



# నువ్వు కోడికత్తికి ఎక్కువ గొడ్డలికి తక్కువ అని మేం అనలేమా?


## జగన్ వ్యాఖ్యలకు మంత్రి నాదెండ్ల కౌంటర్

**విజయవాడ, మహా:** 11 సీట్లు వచ్చిన వాళ్లకు కూడా ప్రతిపక్ష హోదా కావాలంటే జగన్ జర్మనీ వెళ్లడం బెటర్ అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం... పవన్ కార్పొరేటర్ కు తక్కువ, ఎమ్మెల్యేకి ఎక్కువ అని జగన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. జగన్ కామెంట్స్ పై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. క్రిమినల్ మైండ్ తో వ్యాఖ్యలు చేసినట్టుగా ఉందని విమర్శించారు. ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెట్టి మరీ పవన్ కల్యాణ్ ను విమర్శించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. "నువ్వు కోడికత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువ అని మేం అనలేమా? ఏ విధంగా బాబాయ్ హత్య జరిగిందో అందరికీ తెలుసు కదా! నోరుంది కదా అని వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదు" అంటూ నాదెండ్ల ధ్వజమెత్తారు. ఇక జగన్ ను వర్క్ ఫ్రమ్ బెంగళూరు ఎమ్మెల్యే అంటూ నాదెండ్ల ఎద్దేవా చేశారు. "సాధారణంగా ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈయన మాత్రం శాసనసభకు రాడు... తరచుగా బెంగళూరుకు వెళుతుంటాడు. మీరు ఏ విధంగా ప్రజా సమస్యలపై నిలబడతారో చెప్పండి. ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు... ఆ నిర్ణయాన్ని మీరు గౌరవించాలి కదా" అంటూ నాదెండ్ల వ్యాఖ్యానించారు.

# కేంద్రంపై సౌత్ సైరన్..

## స్టాలిన్ సారథ్యంలో 56 పార్టీల కీలక భేటీ.. వార్ షురూ

### దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో ఓ సంయుక్త కమిటీ



**మహా:** డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వర్సెస్ సౌత్ స్టేట్స్ మధ్య వార్ మొదలైంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడితే తాము తీవ్రంగా నష్టపోతామని సౌత్ స్టేట్స్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే డీలిమిటేషన్ వల్ల ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదని అమిత్ షా వాదిస్తున్నారు. బుధవారం తమిళనాడులో నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ ఆసక్తిగా మారింది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని అందువల్ల ఈ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. డీలిమిటేషన్‌పై తమిళనాడు సచివాలయంలో డీఎంకే నేతృత్వంలో ఈ సమావేశం నిర్వహించారు. డీలిమిటేషన్ ప్రక్రియకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ దేశ సంక్షేమం కోసం గత 50 ఏళ్లలో కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్షగా మారకూడదని స్టాలిన్ అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా 2026 తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలని, అది రాబోయే 30 ఏళ్ల వరకు ఉండాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి పంపుతామని అలాగే ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో ఓ సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని స్టాలిన్ తెలిపారు. మొత్తం 64 పార్టీలకు ఆహ్వానం పంపించారు. అందులో 56 పార్టీలు (సంస్థలు సహా) పాల్గొన్నాయి. బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, పుధియ తమిళగం, పుధియ నీది కట్చి, నామ్ తమిళర్ కట్చి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనలేదు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముఖం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే సెల్వపెరుంతగై, అన్నాడీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. జయకుమార్, ఎంఎన్ఎం అధ్యక్షుడు కమల్ హాసన్, వీసీకే అధ్యక్షుడు తిరుమవల్వన్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

### మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు

- 42 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీయమంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

# గ్రూప్-1 పోస్టులపై ఆ వార్తలు నమ్మొద్దు

## టీజీపీఎస్సీ

**మహా :** గ్రూప్ 1 పోస్టులపై తప్పుడు వార్తలను టీజీపీఎస్సీ ఖండించింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని టీజీపీఎస్సీ ఫిర్యాదు చేసింది. తప్పుడు వార్తలపై పోలీసులకు టీజీపీఎస్సీ అధికారులు ఫిర్యాదు చేశారు. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామన్న టీజీపీఎస్సీ త్వరలోనే మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని వెల్లడించింది. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్లవారీగా మార్కులు ఉంచుతామని, గ్రూప్ 1 నియామక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని తెలిపింది. ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని టీజీపీఎస్సీ సూచించింది.



# నన్ను ఓడించేందుకు ఒక్కటయ్యారు

- నేను ఒంటరిని కాను.. 60వేల మంది తోడుగా ఉన్నారు
- ప్రసన్న హరికృష్ణ సంచలన కామెంట్స్

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తనను ఓడించేందుకు ఒక్కటయ్యాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ సిద్ధాంతాలు వేరైనా పట్టభద్రుల బ్యాలెట్ పేపర్ పై ఒకటయ్యాయన్నారు. బుధవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. తాను తిరిగి ఉద్యోగంలోకి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తనను నమ్ముకున్న వ్యక్తుల సమస్యల కోసం భవిష్యత్తులో కొట్లాడుతూ రాజకీయాల్లో కొనసాగుతానన్నారు. ప్రసన్న హరికృష్ణ ఒకడు కాదని ఓట్ల రూపంలో చూపించారని గత ఏడు నెలలుగా నా కోసం కష్టపడిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సంబంధం లేని వ్యక్తులు వచ్చి రాజకీయాలను కలుషితం చేస్తున్నారనే నేను రాజకీయాల్లోకి వచ్చాను. కానీ ప్రసన్న హరికృష్ణ గెలిస్తే మరొక పదిమందిని తయారు చేస్తాడని రాజకీయ పార్టీలు ఏకమయ్యాయన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించానని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వణుకు పుట్టించామన్నారు. నన్ను అడ్డుకునేందుకు సీఎం మూడు సభలు పెట్టారన్నారని, తన నామినేషన్ ను అడ్డుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రయత్నం చేశారన్నారు. బీఆర్ఎస్ నాకు మద్దతు ఇవ్వలేదు. నేను వారిని మద్దతు అడగలేదు. ఓటర్ కు ఒక రూపాయి పంచకుండానే 60 వేల పైగా ఓట్లు తెచ్చుకోగలిగానని ఆయన అన్నారు.

# కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు



**ఢిల్లీ, మహా:** దేశ వ్యాప్తంగా ఉన్న రైతుల కోసం కూడా ప్రత్యేక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉత్తరాఖండ్ అభివృద్ధి కోసం రెండు రోప్‌వే ప్రాజెక్టుల 8 చేపట్టనున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్‌ను సందర్శించుకోవడానికి ఇప్పటి వరకు గుర్రాలు, డోలీలు లేదా నడక ద్వారా కొండలను ఎక్కాల్సి వస్తుంది. దీని వల్ల వృద్ధులు, రోగాలతో బాధపడేవారు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకు 12.9 కిలోమీటర్ల పొడవైన రోప్‌వేను నిర్మించనున్నారు. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్ఓటీ) పద్ధతిలో ఈ రోప్‌వేను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించనున్నారు. ఇందుకు రూ.4.081 కోట్లు ఖర్చు చేయనున్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును పర్యవేక్షించనుంది. కేంద్ర చేపట్టిన పర్వతమాల పరియోజనలో భాగంగా ఈ రోప్‌వేను నిర్మించనున్నారు. సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకు నిర్మించనున్న రోప్‌వే కోసం అత్యంత అధునాతమైన ట్రై కేబుల్ డిటాచబుల్ గోండోలా (3ఎస్) టెక్నాలజీని వినియోగించనున్నారు. ఈ టెక్నాలజీ ఉపయోగించి గంటకు 1,800 మంది ప్రయాణికులను తరలించే అవకాశం ఉంది. ఇక గోవింద్‌ఘాట్ నుంచి హేమ్‌కుండ్ సాహిబ్ జీ రోప్‌వే ప్రాజెక్టును కూడా డీబీఎఫ్ఓటీ పద్ధతిలోనే నిర్మించనున్నారు. ఇందుకు రూ.2,730 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఉత్తరాఖండ్‌లోని చమోలీలో 15,000 అడుగుల ఎత్తులో ఉన్న హేమ్‌కుండ్ సాహిబ్ జీ సిక్కులకు ప్రముఖ పుణ్య క్షేత్రంగా ఉంది. ఈ గురుద్వారను ఏడాదిలో ఐదు నెలల పాటు మాత్రమే తెరిచి ఉంచుతారు.

**రైతులకు గుడ్ న్యూస్..**

కేంద్ర కేబినెట్‌లో మరో కొత్త పథకానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. పశువుల ఆరోగ్యం, రోగ నిరోధానికి రూ.3,880 కోట్లతో నిధిని ఏర్పాటు చేయనుంది. పశువుల ఆరోగ్యం కోసం క్రిటికల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమం ద్వారా పశువులకు వ్యాక్సిన్లు వేయడంతో పాటు తక్కువ ధరకే మందులు అందించనున్నారు. ఇందుకోసం పశు ఔషధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. పశు ఉత్పాదకత మెరుగుపరచడం ద్వారా రైతులకు ఉపాధిని సృష్టించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే గ్రామాల్లో పశువులు వ్యాధుల బారిన పడుతుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా ఫుట్ అండ్ మౌత్ డిసీజెస్ (ఎఫ్ఎండీ), బ్రుసెల్లోసిస్ వంటి వ్యాధుల వల పశువుల మరణాలు సంభవిస్తున్నాయి. వీటిని అరికట్టడానికే కేంద్రం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేసింది.

# ఈ విజయం చిరస్మరణీయం

## మా బాధ్యతను మరింత పెంచింది

### రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా ఎదిగాం
### కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి



**మహా :** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈ విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులందరికీ, ఈ విజయం కోసం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిలాబాద్‌నిజామాబాద్‌కరీంనగర్‌మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడం, ఇదే నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలవడం గర్వకారణమన్నారు. ఈ విజయాన్ని సాధించేందుకు కృషి చేసిన మేధావులకు, పట్టభద్రులకు, పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు. తెలంగాణలో బీజేపీ ఓ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి ఈ విజయం ఒక నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారని, మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం.. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఓ ఉదాహరణ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మల్క కొమురయ్యని గెలిపిస్తే, పట్టభద్రులు చిన్నమైల్ అంజిరెడ్డిని విజయతీరాలకు చేర్చారు. కాంగ్రెస్ సిట్టింగ్ సీటులో విజయం సాధించడం మా బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ బాధ్యతను నెరవేర్చేందుకు రాజీలేని పోరాటం చేస్తామని, ఈ విజయంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



# బీఆర్ఎస్ తప్పులే రైతులకు శాపాలు

## హరీష్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, మహా:** కృష్ణా, గోదావరి జలాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పొరపాటు రైతులకు శాపమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఏపీకి ధారదత్తంగా నీటిని ప్రభుత్వం వదిలిపెట్టిందని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీల నీటిని గత ప్రభుత్వం రాసిచ్చింది.. కానీ మేం అధికారంలోకి వచ్చాక రూల్స్ మార్చాలని ఒత్తిడి తెచ్చామన్నారు. గోదావరి జలాల్లో పాపం అంతా బీఆర్ఎస్‌దేనని విమర్శించారు. హరీష్ రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఏపీ నీళ్లు తరలించుకుపోతుంటే కేసీఆర్, జగన్ కలిసి విందు చేసుకున్నారని మండిపడ్డారు.

# మూడు రోజులు.. మూడు ఫలితాలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ముందుగా టీచర్ నియోజకవర్గ స్థానాల్లో ఫలితాలు తెలిశాయి. తెలంగాణలో నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ గా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీగా కొమురయ్య గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఈ గెలుపు ఆయన సొంతమైంది. మార్చి 27వ తేదీన తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీలకు ఎన్నికలు జరిగాయి. వాటికి సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీ ఉదయం ప్రారంభమైంది. వాటిలో ఒకటి వరంగల్, ఖమ్మం, నల్గొండకు సంబంధించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఇక 2 ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అదే విధంగా.. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ గ్రాడ్యుయేట్ స్థానానికి సంబంధించిన ఎమ్మెల్సీ కౌంటింగ్ బుధవారం రాత్రి ముగిసింది. వీటిలో మూడు స్థానాల ఫలితాలు తేలిపోయాయి. అందులో ప్రధానంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో తొలిసారి బీజేపీ బోణి కొట్టింది. బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందారు. కొమురయ్యకు 12,959 ఓట్లు పోలైయ్యాయి. ఇక 12081 ఓట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కొమురయ్య అవలీలగా దాటారు. ఇక ఈ ఎన్నికల బరిలో నిలిచిన వంగ మహేందర్ రెడ్డికి 7182, అశోక్ కుమార్‌కు 2621, కూర రఘోత్తంరెడ్డికి 428 ఓట్లు పోలైయ్యాయి. ఇక నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాలరెడ్డి విజయాన్ని అందుకొన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండకు సంబంధించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి గెలుపొందారు. ఆయన 11, 800 ఈ మ్యాజిక్ ఫిగర్‌ను దాటేశారు. కరీంనగర్‌నిజామాబాద్‌మెదక్‌ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగింది.

ROBOT!CS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM

WWW.ROBOTICSTECHNO.COM

# URGENT JOB OPENINGS FOR HUMAN RESOURCES (HR) SPECIALISTS

**FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL**

**SALARY** : **RS. 14,000/- PER MONTH**
**VERY LIMITED HOSTEL VACANCIES**

**QUALIFICATION** : **BACHELORS**

**EXPERIENCE** : **FRESHERS**

- FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
- FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
- SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
- HR SPECIAL INCENTIVES & BONUSES
- FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
- WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
- WEEK-OFFS: SATURDAY & SUNDAY
- JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
- EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED



**INDIA BRANCH**
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34

**TEXAS BRANCH**
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE TEXAS 75116-4605, UNITED STATES

**VERMONT BRANCH**
69 ALLEN ST RUTLAND VERMONT 05701, UNITED STATES

**OKLAHOMA BRANCH**
322 N 3RD AVE, DURANT, OKLAHOMA 74701, UNITED STATES

**NEBRASKA BRANCH**
6395 LOCUST ST, GRAND ISLAND NEBRASKA 68801, UNITED STATES

**INTERVIEWS TIMINGS**
**11 AM TO 1 PM**

**HR RECRUITER PHONE**
**95159 79925**

**OFFICE PHONE:**
**99085 31646, 80196 01108**

**INTERVIEWS ADDRESS**
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

■ అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి



**ములుగు, మహా :** ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలను త్వరితగతిన చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25% తగ్గింపు వర్తిస్తుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితి రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ ఐ లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల ఛలో ప్రజాభవన్ పోరుబాట

■ విజయ డెయిరీ పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలి
■ కడ్తాల్ కేంద్రంలో పాడి రైతులు రోడ్డు ఎక్కారు
■ పాడి పశువులతో ప్రజా భవన్ కు రైతుల పాదయాత్ర
■ ప్రజాప్రతినిధులను రైతులను అడ్డుకున్న పోలీసులు
■ అరెస్టు చేసిన కడ్తాల్ పోలీసు స్టేషనుకు తరలింపు





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా :** పాడి రైతులు చలో ప్రజా భవన్ అంటూ కడ్తాల్ మండలంలోని రైతులు రోడ్డు ఎక్కారు. మండల కేంద్రంలోని విజయ డెయిరీలో పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే అసెంబ్లీతో పాటు మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. బుధవారం కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాడి రైతులకు పెండింగులో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, స్థానిక నాయకులతో కలిసి పాడి పశువులతో, మహా పాదయాత్ర చేపట్టి ప్రజా భవనుకు బయలుదేరారు. పాదయాత్ర చేస్తూ ప్రజాభవన్ కి బయలుదేరిన రైతులతో పాటు, ప్రజాప్రతినిధులను కడ్తాల్ పోలీసులు మార్గమధ్యలో అడ్డుకొని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. రైతులు మాట్లాడుతూ.... ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పాడి రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. ఆరు నెలలు గడుస్తున్న విజయ డెయిరీలోని పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించక రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తుందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. పెండింగ్ లో ఉన్న పాల బిల్లును చెల్లించకపోతే అసెంబ్లీతో పాటు, మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీలు గోపాల్ ప్రియ, రమేష్ రంగయ్య, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, తులసి రామ్, కృష్ణయ్య, పాడి రైతులు రాములు యాదవ్, రాజు, పకీర, నాయకులు నరసింహ, రామచంద్రయ్య, రమేష్, పాండు, సిహెచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం, సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసిన సీఎం



**ములుగు, మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులు, సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టారని, మందకృష్ణ మాదిగ చెప్పేవన్నీ అసత్యాలేనని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి విమర్శించారు. బుధవారం ములుగులోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మాలమహానాడు ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకబత్తిని లూకాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ విషయంలో మంద కృష్ణ మాదిగ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, రాజ్యాంగంలో షెడ్యూల్ కులాలు విడిపొమ్మని చెప్పలేదన్నారు. రాజ్యాంగంలో ఆ అంశం ఏపేజీలో ఉందో చూపించాలని డిమాండ్ చేశారు. కలిసి రాజ్యాధికారం కోసం కొట్లాడాలని, ఒకవెళ కులాన్ని తీసివేయాలన్నా, చేర్చాలన్న ఆర్టికల్ 341 ద్వారానే సాధ్యమన్నారు. ఎస్సి వర్గీకరణ పై రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తీరు బాధాకరం అన్నారు. ఓటు రాజకీయాలు చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాలల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అనంతరం మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శిగా ములుగు మండలం జాకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా ఇచ్చార్జిగా నియామిస్తూ పత్రాన్ని అందచేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రి దేవేందర్, కట్ల సతీష్, చిలుక బత్తిని లూకాస్, జెట్టి శంకరయ్య, మేడ అంబేద్కర్, బాణాల విజయరావు, బత్తుల కృష్ణ, కే.రాము, సోమా శ్రీను, కుమ్మరి వెంకన్న, జనగాం సమ్మారావు పాల్గొన్నారు.

# చికెన్ ఎగ్స్ మేళ




**వరంగల్, మహా;** వరంగల్ నగరం 22వ డివిజన్ లోని పోచమ్మ మైదాన్ 80 ఫీట్ రోడ్డు లో గల రాంరెడ్డి చికెన్ మార్కెట్ కంపెనీ ఔట్లేట్ యాజమాన్యం ప్రీమియం చిక్..ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చికెన్, ఎగ్గ్స్ మేళ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రీమియం కంపెనీ ఏజీఎం జ్ఞాన శేఖర్ తోపాటు తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ స్వామి.. రాంరెడ్డిస్ కంపెనీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి వరి ఆధ్వర్యంలో బుధవారం చికెన్ తో పాటు గుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 300 కేజీల చికెన్, 2000 కోడి గుడ్లను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో చికెన్ కోడిగుడ్లు తినవద్దు అని అపోహలు వస్తున్నాయని అలాంటి అపోహలు నమ్మొద్దు అని తెలియజేస్తూ చికెన్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హానీ జరగదని తెలియచేస్తూ ఈ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, యజమాని రాజేష్ , స్థానిక పెద్దలు ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# మహేశ్వరానికి ప్రపంచ స్థాయి పరిశ్రమలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేడు గురువారం మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని కేఎల్ఆర్ చెప్పారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, డీసీపీ సునీతారెడ్డి సహా పోలీస్ ఉన్నతాధికారులు, మంత్రి పర్యటనకు సంబంధించి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఫోర్త్ సిటీతో మహా నగరంగా మారే ఈ ప్రాంతంలో ఆధునిక హంగులతో డీసీపీ కార్యాలయం నిర్మించనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. జెన్నాయిగూడలో ప్రపంచ స్థాయి హంగులతో ఏర్పాటు కానున్న లెన్స్ కార్ట్ పరిశ్రమ భూమిని పరిశీలించారు. ఈ పరిశ్రమలో స్థానికులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని లెన్స్ కార్ట్ ప్రతినిధులను కిచ్చెన్నగారు కోరారు. ప్రభుత్వ భూమిలో జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని పోలీసులకు కేఎల్ఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నరసింహ, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సుభాన్ యాదవ్, సరికొండ పాండు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

■ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకుబ్ రెడ్డి



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం ప్రాంతంకోసం పదవులనుత్యాగంచేసిన కేసీఆర్ హరీష్ రావులు ఎక్కడ. పదవులకోసం పార్టీమారి. గెలిచినతరువాత పదవులనే అమ్ముకునేమీరెక్కడ సామేల్,మాట్లాడేముందు గతాన్ని తలచుకొనిమాట్లాడితే మంచిది. ఎమ్మెల్యే స్థానంలో ఉండి స్థాయిదగ్గట్లు మాట్లాడటంనేర్చుకోండి. బిఆర్ఎస్, కెసిఅర్ లేకపోతే సామెల్ అనేవారు ఎవరు. నిన్నుగెలిపించిన నాయకులే నిన్ను ఛీ కొడుతుంటే.. తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలందరూ నీపైన తిరుగుబాటు చేస్తుంటే మతిభ్రమించి మాట్లాడకు సామేల్,నిన్ను నమ్మి కెసిఅర్ హరీష్‌రావు నీకు గిడ్డంగులచేర్మెన్ పదవి ఇస్తే లక్షల రూపాయలు దండుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు. మున్సిపల్ మార్కెట్ పదవులను పైసలకు అమ్ముకున్నది వాస్తవం కదా అని అన్నారు.మీ పాపాన నీళ్లందక ఎండిపోయిన పొలాలను చూసికన్నీళ్లు కార్చిన జగదీష్ రెడ్డి పైన కామెంట్ చేయడానికి సిగ్గుండాలి కదా సామేలన్న. నియోజకవర్గంలో 17 నెలలుగా నువ్వు చేసిన పనులేవ్వో కొత్తగా తెచ్చిన నిదులేవ్వో చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు.మీది ప్రజపాలానే అయితే నీ రేవంత్ రెడ్డి మంచిపనులే చేస్తే. నువ్వు తుంగతుర్తిని అభివృద్ధి చేసిన అనే నమ్మకంనీకుంటే ఇప్పుడే రాజీనామా చేసి గెలిచి నిరూపించుఅన్నారు.సొల్లు సొల్లు పొల్లు పొల్లు అపి. నీవిచ్చిన హామీలు అయిన మోత్కూర్లో బస్ డిపో. డిగ్రీ కాలేజ్ ఏర్పాటుచేయడానికి. బునాదిగాని కాల్వ నీళ్లు పారడానికి ప్రయత్నం చేయండి అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి అన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి

■ సమానత్వంతోనే సమాజ పురోగతి
■ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి
■ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
■ క్రీడలను ప్రారంభించిన కలెక్టర్



**ములుగు, మహా :** ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత్వం అవసరమని,మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బండారుపల్లి రోడ్డులోగల గిరిజన భవన్ లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమశాఖ అధికారిని కె.శిరీష అధ్యక్షతన వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు నిర్వహిస్తున్న క్రీడలను బుధవారం కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం అభినందనీయమని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, పని ఒత్తిడి తగ్గుతుందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల మధ్య సఖ్యత, సమన్వయం ఏర్పడతాయని పేర్కొన్నారు, షటిల్, స్కిప్పింగ్, చెస్, క్యారం, లెమన్ స్పూన్, గన్నీ బ్యాగ్స్, మ్యూజికల్ చైర్, బెలూన్స్ తదితర ఆటలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష, టిజిఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం



**జయశంకర్ భూపాలపల్లి, మహా;** జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి ,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్మూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు




**ములుగు, మహా :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి . ములుగు జిల్లాలో 10పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. తాగునీరు, బెంచీలు సరిపడా అందుబాటులో ఉంచారు. మొత్తం 2023మంది విద్యార్థులు జనరల్, వొకేషనల్ కోర్సుల్లో మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 112మంది గైర్హాజరు కాగా 1911మంది పరీక్షలు రాశారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిణి చంద్రకళ వెల్లడించారు. బుధవారం ప్రారంభమైన పరీక్షల్లో భాగంగా ములుగులోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. కేంద్రాల వద్ద పోలీసు అధికారులు 144సెక్షన్ అమలు చేశారు. ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపాలి

■ నేదునూరు గ్రామ ప్రజలు కేఎల్ఆర్ ను కోరారు
■ సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి. కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని, నేదునూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిశారు. కందుకూరు మండలంలోని కొన్ని గ్రామాలు కలిపి నూతన మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే మండలానికి చెందిన నేదునూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపాలని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సభ్యులు, తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేఎల్ఆర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన చెన్నగారి లక్ష్మారెడ్డి, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి న్యాయం జరిగేలా, అభివృద్ధి చెందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కందుకూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల కోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్ బేగ్, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సాదా పాండురంగ రెడ్డి, సోలిపాటి అమరేందర్ రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడు, సర్గారి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం జిల్లా ఉపాధ్యక్షులుగా గోవర్ధన్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** సమాచార హక్కు చట్టం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మ్యాడం గోవర్ధన్ నియామకం. సమాచార హక్కు రక్షణ చట్టం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మ్యాడం గోవర్ధన్ ని నియమించినట్టు, జిల్లా అధ్యక్షులు గజ్జి శ్యాంప్రసాద్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్, భోజరాజు ప్రశాంత్ ,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె. రాజు, జనరల్ సెక్రెటరీ చందమల్ల సుధాకర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడ్డ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మ్యాడం గోవర్ధన్ మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువతకి సమాచార హక్కు చట్టంపై అవగాహన లేదన్నారు. దీనిపై నా వంతు నిరంతర కృషి చేస్తానని, జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఇప్పటికీ కూడా సమాచార హక్కు చట్టం బోర్డు లేకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించే తత్వం సమాచార హక్కు చట్టానికి తోడు అవుతుందని నాపై ఉంచిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# క్రైస్తవులు ఎదుటివారి పట్ల దయా గుణాన్ని కలిగి ఉండాలి

## విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల





**హుజూర్ నగర్, మార్చి 05 మహా:** ఉపవాస దీక్షల సమయంలో రహస్యంగా దానధర్మాలు చేయాలని విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఘనంగా విభూది బుధవారం (తపస్ కాలం) ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 6 గంటలకు క్రైస్తవ విశ్వాస భక్తులు సిద్ధపడి దివ్యబలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నుదుటున విభూదితో ఫాదర్ ,బ్రదర్, సిస్టర్స్ సిలువ గుర్తు వేసిన అనంతరం ముఖ్య పరిచర్యలో భాగంగా విభూది బుధవారం గురించి విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల ప్రసంగిస్తూ ఈరోజున ఏసుక్రీస్తు వారిని బంధించి తీసుకొని వెళ్లి శుక్రవారం రోజున సిలువ వేయబడటం జరిగిందని అందుకే ఈ దినాన్ని ప్రత్యేకంగా ఉపవాస దినంగా ప్రకటించారని కొంతమంది 53 రోజులు ఉపవాసం ఉండగా మరి కొంతమంది బుధవారం శుక్రవారం రోజున మాత్రమే ఉపవాసం ఉంటారని మట్టి నుండి వచ్చిన ఈ శరీరం చివరికి మట్టిలోనే కలుస్తుందని అన్నారు. ఈ ఉపవాస సమయాలలో రహస్యంగా ధానధర్మాలు చేయాలని అవి కూడా ఆడంబరంగా చేయకుండా వినయంతో సహృదయంతో ఎదుటివారి పట్ల దయ గుణాన్ని కలిగి ఉండాలని మానవులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ దేవునితో సహవాసం చేయాలని అన్నారు.ప్రతి బుధవారం,శుక్రవారం చర్చి ఆవరణలో 14 స్థలాల సిల్వర్ మార్గం ఉంటుందని ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

ఎల్ఆర్ఎస్ పై అవగాహన కోసం ప్రధాన, సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు

వార్డు ఆఫీసర్ ల వారిగా పూర్తి చేసిన దరఖాస్తుల పై సమీక్ష..



**వరంగల్, మహా;** ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరమని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. ముందుగా క్షేత్ర స్థాయి లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు కాశీబుగ్గ ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సి పి ని ఆదేశించారు. వార్డు ఆఫీసర్ లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కోసం సర్వేయర్ ల సేవలు వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు రజిత, నస్రీన్, ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, యేర్షద్,పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన ఎంపీ స్థానాల నిర్ణయం తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**మహా :** జనాభా ప్రాతిపదికన లోక్ సభ స్థానాలను డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని, కేవలం ఉత్తరాది రాష్ట్రాలు లాభపడతాయని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎంపీ స్థానాల విధానాన్నే కొనసాగించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపధికన లోక్ సభ స్థానాలను డీ లిమిటేషన్ చేస్తే జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే లాభం జరుగుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలలో జనాభా సంఖ్య తక్కువగా ఉందని వినోద్ కుమార్ తెలిపారు. 1971 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుని లోక్ సభ స్థానాలను నిర్ణయించారని, ఇక ముందు కూడా ఇదే పద్ధతిని కొనసాగించాలని, అవసరం అయితే అందుకు రాజ్యాంగాన్ని సవరించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్థాలిన్ ఈరోజు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తప్పు బట్టారని, ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోందని వినోద్ కుమార్ అన్నారు. ఉదాహరణకు తీసుకుంటే 1971 జనాభా లెక్కల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం జనాభా 8.8 కోట్లు కాగా, తాజా జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుంటే 24 కోట్లకు చేరుతుందని, ధీంతో యూపిలో ఎంపీ స్థానాలు అమాంతం భారీగా పెరుగుతాయని వినోద్ కుమార్ వివరించారు. రానున్న రోజుల్లో తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కార్యాచరణను రూపొందిస్తామని వినోద్ కుమార్ ప్రకటించారు.

# ఎస్ఎస్ సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు

పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి

జిల్లాలో 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.. పది వార్షిక పరీక్షలకు 3134 మంది విద్యార్థులు

విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగా చేరుకోవాలి.

అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి



**ములుగు, మహా :** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.అదే విదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ




**హనుమకొండ, మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తీసుకున్న చర్యల పై పోలీసు కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ కమిషనర్ స్థానిక ఇన్స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సతీష్ తోపాటు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి బకాయలు చెల్లించాలి

35,645 కోట్ల సింగరేణి బకాయిలు, ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

అప్పాని శ్రీనివాస్ బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహ:** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిధులు గా అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ (ఎస్ సి ఎం కే ఎస్) పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల హామీలపై 2024 డిసెంబర్ నాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ట్రాన్స్కో, జెన్కో సంస్థలు సింగరేణికి రూపాయలు 35,645 కోట్లు బకాయి పడ్డాయని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూపాయలు 25,000 కోట్ల బకాయిలు ఉండగా , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం బొగ్గు కొనుగోలు చేసిన డబ్బులు కూడా సింగరేణికి ఇవ్వడం లేదు అన్నారు . ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని తమ అవసరాల కోసం వాడుకుంటూ, సింగరేణి సంస్థ ఆర్థిక స్థితిని మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. నాడు టిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ సింగరేణిని ఏటీఎం గా మార్చుకున్నాయి. సంస్థ అభివృద్ధికి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు సింగరేణి కార్మికుల ఓట్లతో గెలిచిన కార్మిక సంఘాల వైఫల్యాన్ని ప్రశ్నించాలని, కార్మికులు నిలదీయాలని పిలుపునిచ్చారు. బిఎంఎస్ పోరాట ప్రత్యేక కార్యాచరణ సమావేశం. ఈనెల 8వ తారీఖున భూపాలపల్లి ఏరియా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆఫీసులో సాయంత్రం 5:00 గం లకు సింగరేణి స్థితిగతుల పై జనరల్ బాడీ సమావేశంలో పలు పోరాట నిర్ణయాలు తీసుకుంటామన్నారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా శ్రీమాన్ కొత్తకాపు లక్ష్మారెడ్డి గఆల్ ఇండియా కోల్ సెక్టర్ ఇంచార్జి , మాధవనాయక్ జాతీయ కార్యదర్శి, అదేవిధంగా పలువురు జాతీయ నాయకులు హాజరవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు వి,సుజెందర్ బ్రాంచి నాయకులు రేణుకుంట్ల మల్లేష్ బ్రాంచి నాయకులు పిట్ కార్యదర్శి రాజు . పని రమేష్.కొట్టూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

ప్రముఖ కంపెనీలతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

34 లక్షల రూపాయల విలువగల నకిలీ పురుగు మందులు స్వాధీనం





**వరంగల్, మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్క్ఫోర్స్ మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.

### పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు

1.పిల్ల నాగవెంకట రంగారావు(41),కుషాయిగూడ, హైదరాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్షీ కాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి (34), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ తోపాటు మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేయగా ఆ కారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన కాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా మంగళవారం నిందితుడైన కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్ లోని చర్లపల్లి ప్రాంతంలో ఉన్న నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు తోపాటు లెబుల్స్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపి లు మధుసూదన్, నందిరాం నాయక్, ఇన్స్పెక్టర్లు తుమ్మ గోపిరెడ్డి, ఎస్సైలు లచ్చయ్య, సాంబయ్య, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# మోత్కూర్లో 50 ఏళ్ల వ్యక్తి ఉరేసుకుని మృతి



**మోత్కూర్, మహా:** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందర కాలనీ సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బీసు లింగ స్వామి (50) (అంగడి బజార్.) చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందికి దించారు. ప్రాథమిక విచారణలో అతడు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం ఆసుపత్రికి రామిరెడ్డి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మరింత విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# గిఫ్ట్ సిటీ ఫండ్స్‌లో భారీగా ఎన్నారైల పెట్టుబడులు

**ముంబై:** గిఫ్ట్ సిటీలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో ప్రవాస భారతీయులు దాదాపు 7 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ చైర్మన్ కె రాజారామన్ తెలిపారు. అలాగే ఇతరత్రా బ్యాంకింగ్ సాధనాల్లో దాదాపు 5,000 మంది ఎన్నారైలు ఒకటిన్నర బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసినట్లు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిటర్స్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన చెప్పారు. గిఫ్ట్ సిటీలోని 30 బ్యాంకుల నిర్వహణలోని ఆస్తుల పరిమాణం (ఏయూఎం) 78 బిలియన్ డాలర్ల స్థాయిని దాటినట్లు వివరించారు. ఇందులో సుమారు 50 బిలియన్ డాలర్ల మొత్తాన్ని దేశీ కార్పొరేట్లు రుణాలుగా తీసుకున్నట్లు, ఇటీవలే ఒక బడా భారతీయ కార్పొరేట్ దిగ్గజం 3 బిలియన్ డాలర్ల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రాజారామన్ చెప్పారు.



**ఐపీవోకి ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్ దరఖాస్తు**

న్యూఢిల్లీ: రియల్ ఎస్టేట్ సంస్థ 'ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్' ఐపీవోకు వచ్చేందుకు సెబీ వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. రూ.392 కోట్ల విలువ చేసే తాజా ఈక్విటీ షేర్లను ఐపీవోలో భాగంగా కంపెనీ లిస్టర్ షేర్‌హోల్డర్ 28.57 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ రూపంలో విక్రయించనున్నారు. ఐపీవో (IPO) ద్వారా మొత్తం రూ.78 కోట్లను సమీకరించాలన్నది కంపెనీ ప్రణాళిక. తాజా ఈక్విటీ షేర్ల జారీ రూపంలో సమకూరే రూ.224 కోట్లను ప్రభుత్వ, చట్టపరమైన అనుమతులు, అదనపు ఫ్లోర్ స్పేస్ కొనుగోలుకు తదితర అవసరాలకు వినియోగించనుంది. రూ.74 కోట్లను రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది. ఈ సంస్థ ప్రధానంగా ముంబై, పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు నిర్వహిస్తుంటుంది.

**అదానీ విల్మర్ చేతికి 'టాప్స్'**

న్యూఢిల్లీ: టాప్స్ బ్రాండుతో పచ్చళ్లు, సాస్‌లు తయారు చేసి విక్రయిస్తున్న జీడీ ఫుడ్స్‌ను కొనుగోలు చేసినట్లు ఎఫ్ఎంసీజీ దిగ్గజం అదానీ విల్మర్ (Adani Wilmer) తాజాగా పేర్కొంది. ఇందుకు జీడీ ఫుడ్స్ మ్యాన్యుఫాక్చరింగ్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్‌తో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. దీనిలో భాగంగా తొలుత 80 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. తదుపరి మూడేళ్లలో మిగిలిన 20 శాతం వాటాను చేజిక్కించుకోనుంది.

**ఐపీఏ గూటికి క్వాలిటీ యానిమల్ ఫీడ్స్**

ముంబై: ఇండియన్ పౌల్ట్రీ అలయెన్స్ (ఐపీఏ) తాజాగా క్వాలిటీ యానిమల్ ఫీడ్స్‌ను కొనుగోలు చేసింది. ఇందుకు రూ. 300 కోట్లు వెచ్చించినట్లు అల్లన గ్రూప్ అనుబంధ సంస్థ ఐపీఏ వెల్లడించింది. తాజా కొనుగోలు ద్వారా దేశీ పౌల్ట్రీ పరిశ్రమలో పటిష్టపడనున్నట్లు ఐపీఏ ఒక ప్రకటనలో పేర్కొంది. కంపెనీ ఫ్రోజెన్ హలాల్ మీట్, తృణధాన్యాలతోపాటు ఫ్రూట్ పల్ప్‌లు, కాఫీ, పెట్ ఫుడ్ తదితర కన్జూమర్ ప్రొడక్టుల తయారీ, ఎగుమతులను చేపడుతోంది.

# ఇన్వెస్టర్లూ.. ఇలాంటి స్కామ్‌లపై జాగ్రత్త!

అత్యంత మోసపూరితమైన ఆర్థిక నేరాల్లో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కూడా ఒకటి. టెక్నాలజీతో పాటు స్కాములు కూడా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో ఇలాంటి సైకలాజికల్ మోసాల బారిన పడకుండా నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ (NPCI) ఇన్వెస్టర్లను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిస్తోంది. ఆర్థిక నిపుణుల ముసుగులో, పేరొందిన సంస్థల పేరిట ఎండార్స్‌మెంట్స్‌తోనూ, కొన్ని సందర్భాల్లో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఫేక్ వీడియోలను ఉపయోగించి మోసగాళ్లు అమాయకులకు వల వేస్తారు. అసాధారణమైన రాబడులొస్తాయని, విశిష్టమైన పెట్టుబడి అవకాశాలని, పరిమిత కాలం పాటే ఉండే డీల్స్ అంటూ కనీసం ఆలోచించుకోనివ్వకుండా ఇన్వెస్ట్ చేసేలా ప్రేరేపిస్తారు. ఇక ఇన్వెస్ట్ చేసిన వెంటనే మోసగాళ్లు ఠక్కున మాయమైపోతారు లేదా తాము మోసపోతున్నామనే విషయాన్ని బాధితులు గ్రహించే వరకు వారి నుంచి డబ్బు లాగుతూనే ఉంటారు.




**ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్‌లో రకాలు**


ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాంలు, యాప్‌లు: స్కామర్లు అచ్చం చట్టబద్ధమైన బ్రోకర్లు, ఫండ్ హౌస్‌లు లేదా ఎక్స్చేంజీలవిగా అనిపించే బోగస్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు లేదా వెబ్‌సైట్లను తయారు చేస్తారు. ఫేక్ స్క్రీన్‌లపై వర్చువల్ లాభాలను చూపించడం ద్వారా డబ్బు డిపాజిట్ చేసేలా తొలుత యూజర్లను వలలోకి లాగుతారు. యూజర్లు గణనీయమైన మొత్తాలను ఇన్వెస్ట్ చేశాక, వారు ఆ నిధులను విత్‌డ్రా చేసుకోకుండా అడ్డుపడతారు. డిస్కౌంట్ ధరల్లో షేర్లు: ఎవరికీ అంతగా తెలియని, అతి తక్కువ వాల్యూమ్స్‌తో ట్రేడయ్యే షేర్లను మోసగాళ్లు ప్రమోట్ చేస్తారు. ముందుగా అతి కొద్ది మంది క్లయింట్లకు మాత్రమే, భారీగా డిస్కౌంట్ రేట్లకు అవి లభిస్తాయని నమ్మబలుకుతారు. దురుద్దేశపూరితంగా, ఎక్స్చేంజ్ లేదా బ్రోకింగ్ హౌస్‌లకు కాకుండా తమ వ్యక్తిగత ఖాతాల్లోకి నిధులను బదిలీ చేయాలంటూ ఇన్వెస్టర్లను కోరతారు. షేర్ల ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు గడించొచ్చని మభ్యపెడుతూ, ఈ తరహా స్కామ్‌లలో మోసగాళ్లు సాధారణంగా లక్షల్లో భారీ ఎత్తున నిధులను కొల్లగొడతారు. ఫేక్ జాబ్ స్కామ్‌లు: సోషల్ మీడియా పేజీలను లైక్ చేయడం లేదా లేదా రివ్యూలు రాయడంలాంటి తేలికైన పనులు చేసే ఉద్యోగాలిచ్చే కంపెనీల ముసుగులో స్కామర్లు సంప్రదించవచ్చు. నమ్మకాన్ని చూరగొనేందుకు ముందు కాస్త మొత్తం చెల్లించవచ్చు. ఆ తర్వాత ప్రాథమిక పెట్టుబడుల అవకాశాలంటూ చిన్న చిన్న కొనుగోళ్లు జరిపేలా బాధితులను మోసగిస్తారు. ఆ తర్వాతెప్పుడో ఈ స్కీముల మోసపూరిత స్వభావం బయటపడుతుంది. పోంజి, పిరమిడ్ స్కీములు: ఈ తరహా స్కాముల్లో అధిక రాబడులు వస్తాయని ఇన్వెస్టర్లకు నమ్మబలుకుతారు. తొలుత వచ్చిన ఇన్వెస్టర్లకు వాస్తవ లాభాలను కాకుండా కొత్త ఇన్వెస్టర్ల నుంచి వచ్చే డబ్బు నుంచి చెల్లిస్తారు. కొత్తగా డబ్బు రావడం ఆగిపోతే ఇవి కుప్పకూలిపోతాయి. స్కామ్‌ల నుంచి ఇలా దూరంగా ఉండండి.. ఇన్వెస్ట్ చేసే ముందు ధ్రువీకరించుకోవాలి: ఆయా సంస్థలు రిజిస్టర్ అయినవా లేదా అనేది సెబీ (SEBI), ఆర్బీఐ (RBI) లేదా ఇతరత్రా అధికారిక నియంత్రణ సంస్థల వెబ్‌సైట్లలో చెక్ చేసుకోవాలి. అధిక రాబడుల హామీలపై అప్రమత్తంగా ఉండాలి: ఏదైనా పెట్టుబడి నమ్మశక్యం కానంతగా బాగుందనిపిస్తోందంటే, అది స్కామ్ అయి ఉండొచ్చు. ఒత్తిళ్లకు తలొగ్గవద్దు: చట్టబద్ధమైన పెట్టుబడులను చేసేందుకు అత్యవసరంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉండదు వెబ్‌సైట్, ఈమెయిల్‌ను చెక్ చేసుకోవాలి: HTTPS, అధికారిక డొమైన్ పేర్లు చూసుకోవాలి, అవాంఛిత లింకులపై క్లిక్ చేయకూడదు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను షేర్ చేయొద్దు: మోసపుచ్చేందుకు, డబ్బు కాజేసేందుకు మోసగాళ్లు వీటిని ఉపయోగించుకుంటారు. అనుమానాస్పద నంబర్ల గురించి 1930కి డయల్ చేయడం ద్వారా నేషనల్ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్‌కి లేదా టెలికం డిపార్ట్‌మెంట్‌కి ఫిర్యాదు చేయండి. మెసేజీలను సేవ్ చేసుకోండి. స్క్రీన్‌షాట్లు తీసుకోండి. సంప్రదింపుల వివరాలను భద్రపర్చుకోండి.

# ఆరు శాతం ఉద్యోగులకు డిస్నీ లేఆఫ్స్! కారణం..

టెలివిజన్ ప్రేక్షకులు తగ్గిపోవడం, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు ఆదరణ పెరుగుతుండడం సంప్రదాయ ఎంటర్‌టైన్‌మెంట్ నెటవర్క్‌లకు శాపంగా మారుతోంది. మారుతున్న మీడియా అవకాశాలకు అనుగుణంగా డిస్నీ ఏబీసీ న్యూస్ గ్రూప్, డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్‌ల్లో పని చేస్తున్న తన సిబ్బందిని తగ్గించే ప్రణాళికలను ప్రకటించింది. సంస్థలోని ఆరు శాతం ఉద్యోగులు అంటే సుమారు 200 మందిపై ఈ ప్రభావం పడనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. '20/20', 'నైట్ లైన్'తో సహా అనేక షోలు ఒకే యూనిట్‌గా ఏకీకృతం కాబోతున్న ఏబీసీ న్యూస్‌పై ఈ తొలగింపులు ప్రభావం చూపుతాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. పాపులర్ న్యూస్ టాక్ షో 'గుడ్ మార్నింగ్ అమెరికా' దాని మూడు గంటల షో సమయాన్ని ఒకే ప్రొడక్షన్ టీమ్ కింద ఏకీకృతం చేయనున్నారు. లేఆఫ్స్‌తో దీని కార్యకలాపాలను క్రమబద్ధీకరించబోతున్నట్లు తెలుస్తుంది. డిస్నీ పునర్నిర్మాణ ప్రయత్నాల్లో భాగంగా తన డిజిటల్ ఎడిటోరియల్, సోషల్ బృందాలను వార్తల సేకరణ, ప్రదర్శనలు, సొంత స్టేషన్ల విభాగాలతో అనుసంధానించాలని యోచిస్తోంది. సంప్రదాయ కేబుల్ టీవీల వాడకం తగ్గుతుండడం, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రేక్షకులు మళ్లుతుండడంతో డిస్నీ ఇలా లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు కొందరు అధికారులు తెలిపారు. డిమాండ్ ఉన్న కంటెంట్ (కంటెంట్ ఆన్ డిమాండ్) ఆధిపత్యం చలాయిస్తున్న యుగంలో ఇతర పోటీదారులకంటే మెరుగ్గా ఉండేందుకు ప్రపంచవ్యాప్తంగా మీడియా కంపెనీలు తమ వ్యాపార నమూనాలను పునర్నిర్మిస్తున్నాయి. డిస్నీ తీసుకున్న ఈ లేఫ్స్ ప్రకటన ఉద్యోగుల్లో ఆందోళనను రేకెత్తించినప్పటికీ, మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతల నేపథ్యంలో మీడియా సంస్థలు అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడంపై డిస్నీ దృష్టి పెట్టడం కంపెనీకి మేలు చేస్తుందని కొందరు నమ్ముతున్నారు.




## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# ఉక్రెయిన్ ఖనిజ కాంతులు

అమెరికా, ఉక్రెయిన్ దేశాల మధ్య జరిగిన ఖనిజాల ఒప్పందంపై సఫలీకృతం కాలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ మధ్య వైట్‌హౌస్‌లో జరిగిన వివాదాస్పద ఓవల్ ఆఫీస్ సమావేశం తర్వాత అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఆశించిన ఖనిజాల ఒప్పందంపై సంతకాలు జరగలేదు. ప్రతిపాదిత పునర్నిర్మాణ పెట్టుబడి నిధి "ఖనిజాలు, హైడ్రోకార్బన్లు, చమురు, వాయు నిక్షేపాలను" సూచిస్తోంది. మరీ ముఖ్యంగా లౌడ్ స్పీకర్లు, కంప్యూటర్ హార్డ్ డ్రైవ్ లతో సహా హైటెక్ ఉత్పత్తుల తయారీకి కీలకమైన లోహాలపై ట్రంప్ ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది. ఓ వైపు రష్యాతో యుద్ధం.. మరో వైపు అమెరికాతో ఖనిజాల ఒప్పందం నేపథ్యంలో ఉక్రెయిన్ ఖనిజ సంపద ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. దాదాపు 15 ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజ వనరులను కలిగి ఉన్నట్లు ఉక్రెయిన్ చెప్పుకుంటోంది. దీని ప్రకారం.. ఇది ఐరోపాలో అత్యంత ఖనిజ వనరులు కలిగిన దేశాలలో ఉక్రెయిన్ ఒకటి. ఇక్కడ లిథియం, టైటానియం, యురేనియం నిల్వలు అధికంగా ఉన్నాయి.

**ఖనిజ వనరుల సంపద**

ఉక్రేనియన్ జియాలజికల్ సర్వే నుండి వచ్చిన డేటా ప్రకారం ఉక్రెయిన్ ప్రపంచంలోని ఖనిజ వనరులలో సుమారు 5% కలిగి ఉంది. వీటిలో అమెరికా కీలకమైనవిగా భావించే 50 పదార్థాలలో 23 ఉన్నాయి. ఉక్రెయిన్ వైవిధ్యమైన భౌగోళిక భూభాగం విలువైన ఖనిజాల విస్తృత శ్రేణికి నిలయంగా ఉంది.

**లిథియం నిల్వలు**

ఉక్రెయిన్ ఐరోపాలో అతిపెద్ద లిథియం నిల్వలను కలిగి ఉంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి నిల్వలలో ఉపయోగించే లిథియంఅయాన్ బ్యాటరీలకు కీలకమైన భాగం. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ వైపు మళ్లడం వల్ల లిథియంకు పెరుగుతున్న డిమాండ్ ఉక్రెయిన్ లిథియం నిక్షేపాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను తెలిజేస్తోంది.

**టైటానియం నిల్వలు**

ఏరోస్పేస్, సైనిక, వైద్య అనువర్తనాలకు కీలక లోహమైన టైటానియం నిల్వలు ఉక్రెయిన్‌లోనే అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో వెలికితీస్తున్న టైటానియం ఖనిజంలో 7 శాతం ఇక్కడి నుంచే వస్తోంది.

**యురేనియం నిల్వలు**

లిథియం టైటానియంతో పాటు , ఉక్రెయిన్ ఐరోపాలో అతిపెద్ద యురేనియం నిల్వలకు నిలయంగా ఉంది. ఇది అణుశక్తి ఉత్పత్తికి ఒక కీలక వనరు. ఇక్కడి యురేనియం నిక్షేపాలు ప్రపంచ ఇంధన అవసరాలకు సహకరిస్తూ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.

**భౌగోళిక, రాజకీయ, ఆర్థిక ప్రభావాలు**


ఉక్రెయిన్ ఖనిజ సంపద వ్యూహాత్మక ప్రాముఖ్యత అతిశయోక్తి కాదు. డిఫెన్స్, హైటెక్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ వంటి పరిశ్రమలకు ఈ వనరుల అందుబాటు కీలకం. రష్యాతో కొనసాగుతున్న సంఘర్షణ, కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ పోటీ ఉక్రెయిన్ నిక్షేపాలపై ఆసక్తిని పెంచింది.

**సవాళ్లు.. అవకాశాలు**

ఉక్రెయిన్ ఖనిజ సంపద గణనీయమైన అవకాశాలను అందిస్తుండగా, పరిగణించవలసిన సవాళ్లు కూడా ఉన్నాయి. ఈ ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్ కు గణనీయమైన మూలధన పెట్టుబడి సాంకేతిక నైపుణ్యం అవసరం. అదనంగా, రష్యాతో కొనసాగుతున్న సంఘర్షణ మైనింగ్ కార్యకలాపాల స్థిరత్వం భద్రతకు ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, అవసరమైన వనరుల ప్రధాన ప్రపంచ సరఫరాదారుగా ఉక్రెయిన్ సామర్థ్యం బలంగా ఉంది. ఈ దేశం తన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకునే సామర్థ్యం గణనీయమైన ఆర్థిక లాభాలను ఇస్తుంది. ప్రపంచ సరఫరా గొలుసుల వైవిధ్యతకు దోహదం చేస్తుంది.

# కుటుంబం తలరాత మార్చిన కుంభమేళా.. 30 కోట్లు సంపాదన

**లక్నో:** ఇటీవల ముగిసిన మహాకుంభమేళా నిర్వహణపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న వేళ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీటుగా బదులిచ్చారు. పడవలు నడిపే కుటుంబాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని సమాజ్‌వాదీ పార్టీ చేసిన విమర్శకు రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో సీఎం యోగి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం యోగి మాట్లాడుతూ..'45 రోజులపాటు కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సనాతన ఆధ్యాత్మిక వైభవం మహాకుంభ్‌మేళా. ప్రయాగ్‌రాజ్‌లో ఒక కుటుంబం విజయగాథ చెప్తా. ఆ కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. 45 రోజుల కుంభమేళా రోజుల్లో ఈ కుటుంబం ఏకంగా రూ.30 కోట్ల లాభాలను కళ్లజూసింది. అంటే ఒక్కో బోటు రూ.23 లక్షల లాభాల తెచ్చింది. రోజుల లెక్కన చూస్తే ఒక్కో బోటు నుంచి రోజుకు రూ.50,000 నుంచి రూ.52,000 లాభం వచ్చింది' అని అన్నారు. ఇదే సమయంలో కుంభమేళా వివరాలను యోగి వెల్లడించారు. ఒక్క తొక్కిసలాట ఘటన తప్పితే 45 రోజుల్లో ఏకంగా 66 కోట్ల మంది భక్తులు సంతోషంగా మేళాకు వచ్చి వెళ్లారు. ఒక్క నేరం జరగలేదు. మహిళలపై వేధింపులు, కిడ్నాప్, దోపిడీ, హత్య ఘటన ఒక్కటి కూడా జరగలేదు అని అన్నారు.




**వేల కోట్లు పెడితే లక్షల కోట్ల వ్యాపారం..**

కుంభమేళాకు ఏర్పాట్లు, రక్షణ, భద్రత తదితరాల కోసం అయిన మొత్తం ఖర్చు రూ.7,500 కోట్లు. 200కుపైగా రోడ్లను వెడల్పు చేశాం. 14 ఫ్లైఓవర్లు కట్టాం. 9 అండర్‌పాస్‌లు నిర్మించాం. 12 కారిడార్లను సిద్ధంచేశాం. దీంతో పలు రంగాల్లో మొత్తంగా ఏకంగా రూ.3 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది. హోటల్ రంగంలో రూ.40,000 కోట్ల వ్యాపారం జరిగింది. ఇక ఆహారం, నిత్యావసరాల విభాగంలో రూ.33,000 కోట్లు, రవాణారంగంలో రూ.1.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది. రూ.660 కోట్ల విరాళాలు వచ్చాయి. జాతీయరహదారుల వెంట టోల్‌ట్యాక్స్ రూపంలో రూ.300 కోట్లు వచ్చాయి. ఇతర రెవిన్యూ మార్గాల్లో రూ.66,000 కోట్ల వ్యాపారం జరిగింది. ఈఏడాది దేశ స్థూలజాతీయోత్పత్తికి కుంభమేళా సైతం తన వంతు వాటాను అందించింది అని యోగి చెప్పారు.

# వాళ్ల కల హిందీయా.. కేంద్రంపై కమల్ హాసన్ విసుర్లు

ప్రముఖ నటుడు.. తమిళనాడు రాజకీయ నేత కమల్ హాసన్ కేంద్రంలోని బీజేపీపై భగ్గుమన్నారు. హిందీయేతర రాష్ట్రాలపై బలవంతంగా భాషను రుద్దే ప్రయత్నం ఏమాత్రం సహించరానిదని.. అన్ని రాష్ట్రాలను హిందీ రాష్ట్రాలుగా మార్చేసి లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారాయన. బుధవారం తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన అఖిలపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ భేటీకి మక్కల్ నీది మయ్యం తరపున కమల్ హాసన్ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం హిందీ భాషను తప్పించడంతో పాటు.. 1971 జనాభాల లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రానికి వ్యతిరేకంగా డిమాండ్లతో ఈ భేటీలో ఓ తీర్మానం చేశారు. అనంతరం.. జరిగిన ఎంఎన్ఎం పార్టీ మీటింగ్‌లో కమల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మన కల ఇండియా. కానీ వాళ్ల కల హిందీయా. బలవంతంగా హిందీని హిందీయేతర ప్రాంతాలకు రుద్దాలన్నదే వాళ్ల ప్రయత్నం. తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. అది నెరవేరకుండా తమిళులంతా ఏకమై పోరాడాలి'' అని పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారాయన. అయితే హిందీయా కామెంట్లు గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేయడం గమనార్హం. 2019లో హిందీ దివస్ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా.. సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఉన్న ఏకైక భారతీయ భాష హిందీనేనని పేర్కొన్నారాయన. అయితే.. ఈ పోస్టుకి నాడు డీఎంకే అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్ కౌంటర్ ఇచ్చారు. ఇది ఇండియా అని.. హిందీయా కాదని కౌంటర్ పోస్ట్ చేశారు. ఇదిలా ఉంటే.. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా చెబుతోంది. ఈ వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కొట్టిపడేశారు. అయినప్పటికీ దీనిపై పలు రాష్ట్రాల తమ ఆందోళనను వ్యక్తంచేస్తున్నాయి. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని బీజేపీ, ఇతర రాష్ట్రాల్లోని పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై మరో ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ (Vijay) కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందని.. ఎట్టి పరిస్థితుల్లో దీన్ని అంగీకరించమని ఓ ప్రకటనలో తెలిపారాయన.




# 'నా భార్య నా రక్తం తాగేస్తోంది.. ఏం చేయమంటారు!'

లక్నో: 'నా భార్యకు నాకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. తను ప్రతి రోజు నా కలలోకి వస్తుంది. నా గుండెలపై కూర్చుంటుంది. నా రక్తాన్ని తాగేందుకు ప్రయత్నిస్తుంది. అందుకే నేను నిద్ర పోలేకపోతున్నా. ఫలితమే నా విధుల్లో సమయ పాలన పాటించలేకపోతున్నా'అంటూ ఓ పారామిలటరీ జవాన్ తన కమాండర్‌కు లేఖ రాశారు. ఆ లేఖ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భార్య పోరు పడలేక సదరు జవాన్ రాసిన ఆ లేఖను లక్షల మంది నెటిజన్లు షేర్ చేస్తున్నారు. ఇంతకి ఏం జరిగింది? దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా డేగ కన్నుతో నిత్యం రక్షణ కల్పించే పారా మిలరీ విభాగంలో ప్రొవిన్సియల్ ఆర్మ్డ్ కానిస్టేబులరీ (pac) విభాగం ఉంది. ఉత్తరప్రదేశ్ కేంద్రంగా 44వ ప్రదేశిక్ ఆర్మ్డ్ కాన్స్టేబులరీ విభాగంలో ఓ జవాన్ విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో సిన్సియర్‌గా, స్ట్రిక్ట్‌గా ఉండే సదరు జవాన్‌లో ఇటీవల కాలంలో సమయ పాలన లోపించింది. డ్యూటీ టైంకు రాకపోవడం, షేవింగ్ చేసుకోకపోవడం, చిందవందరగా యూనిఫారమ్ ధరించడం, ఇచ్చిన పనిని సకాలంలో చేయకుండా ఆలస్యం చేస్తుండేవారు.

**విధుల్లో నిర్లక్ష్యం.. అందుకు కారణం**

ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గత నెల 17న పీఏసీ 44వ బెటాలియన్ జీస్క్వాడ్ కమాండర్ మదుసూధన్ శర్మ సదరు జవాన్‌కు విధుల్లో అలసత్వం వహిస్తున్నారని, వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో.. మందురోజు విధులు ఎలా జరిగాయో తెలుసుకుని.. ఆ రోజు విధులు ఎక్కడ నిర్వహించాలో ప్రతి రోజు ఉదయం బ్రీఫింగ్ ఉంటుంది. ఆ బ్రీఫింగ్‌కు గైర్హాజరు కావడం కాకుండా ఆలస్యంగా రావడం, మిలటరీ విభాగంలో విధులు నిర్వహించే వారు తప్పనిసరిగా ఫుల్ షేవింగ్ చేసుకోవాలి. కానీ అలా షేవింగ్ చేసుకోకుండా విధులు నిర్వహించడం, ఇష్టానుసారంగా యూనిఫారమ్ ధరించడం, ఇచ్చిన పనిని సకాలంలో పూర్తి చేయకుండా ఆలస్యం ఎందుకు చేస్తున్నారో లేఖలో పేర్కొన్నారు. వివరణ ఇచ్చేందుకు ఒకరోజు సమయం కూడా ఇచ్చారు.



## అకీరా హీరో అయితే కచ్చితంగా హీరోయిన్

# ఆమెనే ఉండాలట..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఇక రాజకీయాలలోకి వచ్చాక పవన్ సినిమాలపై ఫోకస్ తక్కువగా పెడుతున్నాడు. రానున్న రోజులలో పవన్ ఎక్కువగా సినిమాలు చేసే అవకాశం లేదు. దీంతో పవన్ తనయుడు అకీరాని హీరోగా చూడాలని అభిమానులు అనుకుంటున్నారు. అకీరా నందన్ తొలిసినిమా ఎప్పుడు ప్రారంభం అవుతుందని కొన్నాళ్లుగా జోరుగా డిస్కషన్ జరుగుతుంది. అయితే పవన్ తన వారసుడు అకీరా నందన్ ను అతి త్వరలో లాంచ్ చేసే పనిలో నిమగ్నమయ్యారని ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది. అకీరా నందన్ ను ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ లాంచ్ చేయనున్నట్టు సమాచారం. సూపర్ స్టార్ మహేశ్ బాబు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ లను కూడా ఇండస్ట్రీకి పరిచయం చేసింది అశ్వినీ దత్ కాగా, ఇప్పుడు అకీరా నందన్ బాధ్యతలను కూడా ఆయనే తీసుకున్నారని తెలుస్తోంది. అయితే అకీరా నందన్ హీరో అయితే ఆయన సరసన నటించే కథానాయిక ఎవరు అయితే బాగుంటుందనే చర్చ కూడా మొదలైంది.. అఖీరానందన్ ఎప్పుడు ఇండస్ట్రీలోకి హీరోగా ఎంట్రీ ఇచ్చిన సరే హీరోయిన్ మాత్రం మహేష్ బాబు కూతురు సీతార అయి ఉండాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి పవన్ కళ్యాణ్ - మహేష్ బాబు మధ్య మంచి స్నేహ బంధం ఉంది. ఈ క్రమంలో అకీరా సరసన సితారని హీరోయిన్‌గా పరిచయం చేయడానికి మహేష్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోవచ్చు. మరోవైపు సితార కూడా సినీ ఇండస్ట్రీలో తన సత్తా చూపించాలని ఎంతగానో అనుకుంటుంది. మరి అకీరాసితార జంటగా ఎవరైన సినిమా తీస్తే మాత్రం అది బ్లాక్ బస్టర్ కావడం ఖాయం. ఇది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. కాగా,అకీరా నందన్ మొదటి సినిమాకు తమిళ దర్శకుడు విష్ణువర్ధన్ దర్శకత్వం వహించనున్నాడని గత కొద్ది రోజులుగా సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్‌తో 'పంజా' సినిమాను తెరకెక్కించిన విష్ణువర్ధన్, ఇప్పుడు అకీరా నందన్‌ను లాంచ్ చేయడంకి సంబంధించి కూడా పూర్తి క్లారిటీ రావలసి ఉంది.




## ఇద్దరు కొడుకులని కవర్ చేసింది..

## ఇప్పుడు తండ్రితో రొమాన్స్‌కి రెడీ అయిన బుట్టబొమ్మ

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న `కూలీ`లో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. క్రేజ్ ఉన్న సమయంలో రెచ్చిపోయింది. రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచేసింది. వచ్చిన అవకాశాలని దేనిని వదులుకోలేదు. అయితే ఇందులో కొన్ని దెబ్బ కొట్టడంతో పూజా ఇప్పుడు రూట్ మార్చింది. కంటెంట్ ఉన్న సినిమాలు, బలమైన పాత్రలే చేయాలని అనుకుంటుందట. ఇప్పుడు కోలీవుడ్‌లో పూజా నటిస్తున్న విజయ్ `జన నాయగన్`, సూర్య `రెట్రో` చిత్రాలు కూడా అలాంటివే అని తెలుస్తుంది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే `రంగస్థలం`లో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి `కూలీ`లో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ `కూలీ`లో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో `ఒక లైలా కోసం`, అఖిల్‌తో `మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్` చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.

## మార్కో సినిమాని బ్యాన్ చేయండి

### కేంద్రానికి లేఖ రాసిన సెన్సార్ బోర్డు.!



మార్కో సినిమాను బ్యాన్ చేయాలంటూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కేంద్రానికి లేఖ రాసినట్లు తెలుస్తుంది. మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. సినిమాలో మితిమీరిన వయోలెన్స్ ఉన్న కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమాను బ్యాన్ చేయాలంటూ సెన్సార్ బోర్డు కేంద్రానికి లేఖ రాసింది. ఈ సినిమా ఓటీటీలో సోనీ లివ్‌తో పాటు అమెజాన్ ప్రైమ్, ఆహాలో ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమాను ఓటీటీలో నుంచి బ్యాన్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కోరింది. ఈ చిత్రాన్ని మరి దారుణంగా తెరకెక్కించడంతో పాటు చిన్న పిల్లలను క్రూరంగా చంపడం, గర్భిణి యువతిని.. కళ్లు లేని యువకుడిని చంపే సన్నివేశాలు దారుణంగా ఉన్నయంటూ సెన్సార్ బోర్డ్ తెలిపింది. అందుకే ఈ సినిమాను ఓటీటీలో నుంచి తొలగించాలని కోరుతూ లేఖ రాసినట్లు సమాచారం. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాను టీవీలో ప్రసారం చేయకుండా బ్యాన్ విధించినట్లు తెలుస్తుంది.

## కల్పన వర్షెన్ ఒకలా, ఆమె కూతురు వర్షెన్

# ఇంకోలా..

### సింగర్ కేసులో కూతురు ఏమని చెప్పిందంటే.!

సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం కేసుకి సంబంధించి నెట్టింట అనేక వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. కల్పన భర్త పెట్టిన టార్చర్ వలన సూసైడ్ చేసుకుందని కొందరు అంటుంటే, లేదు లేదు కూతురితో జరిగిన మనస్పర్థల కారణంగా ఆత్మహత్యాయత్నంకి ప్రయత్నించిందని ఇంకొందరు అంటున్నారు. అయితే కొద్ది సేపటి క్రితం స్పృహలోకి వచ్చిన కల్పన దగ్గర స్టేట్‌మెంట్ తీసుకున్నారు.తన కూతురితో జరిగిన మనస్పర్థల కారణంగా నిద్ర లేకపోవడంతో అధిక మోతాదులో నిద్రమాత్రలు తీసుకున్నాను. దాని వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు వివరణ ఇచ్చారు. కల్పన విషయంలో ఎవరిది తప్పు లేదని కేపీహెచ్‌బీ పోలీసులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. అయితే కల్పన కూతురు మాత్రం తాజాగా మీడియా ముందుకు వచ్చి తన వర్షెన్ వేరేలా చెప్పింది . కల్పన హాస్పిటల్ లో చేరిందని విషయం తెలుసుకున్న కూతురు వెంటనే కేరళ నుంచి బయలుదేరి హైదరాబద్‌కి వచ్చింది. ఇప్పటికే పోలీసులు ఆమె స్టేట్మెంట్ రికార్డ్ చేసినట్టు తెలుస్తుంది. ఇక పోలీసులతో మాట్లాడిన అనంతరం కల్పన కూతురు మీడియాతో మాట్లాడుతూ...`నా తల్లి కల్పన సూసైడ్ చేసుకోలేదు. డాక్టర్ల సూచన మేరకు జోల్ ఫ్రెష్ మాత్రలు తీసుకుంది.

అయితే మాత్రలు కాస్త ఎక్కువ మోతాదులో తీసుకోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిందని సింగర్ కల్పన కూతురు పేర్కొంది. అందరు అనుకుంటున్నట్టు మా కుటుంబంలో ఎలాంటి వివాదాలు లేవు. ప్రస్తుతం అమ్మ హైదరాబాద్‌లో లా పీజీ చేస్తుండగా, దాని వలన మానసిక ఒత్తిడికి గురవుతుంది. దానివల్ల మా అమ్మకు ఇన్సోమియా (నిద్రలేమి) సమస్య వచ్చింది. ట్రీట్మెంట్ లో భాగంగా డాక్టర్ ఆమెకు కొన్ని మెడిసిన్స్ ఇవ్వగా, అవి ఓవర్ డోస్ తీసుకోవడం వలన అపస్మారక స్థితి లోకి వెళ్లి ఉంటుందని` తెలిపింది. ఇది ఆత్మహత్య కాదు. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి. కొని రోజుల్లో మా అమ్మ పూర్తి ఆరోగ్యంతో మీ ముందుకు వస్తారు అని తెలిపింది.అయితే కల్పన ఏమో తన కూతురి వల్లనే ఇలా టాబ్లెట్ తీసుకున్నా అని చెప్పగా, ఆమె కూతురు మాత్రం అదేమి లేదని అంటుంది. ఏది ఏమైన కల్పన త్వరగా కోలుకుంటే అదే పదివేలు అని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# క్రీడా వార్తలు SPORTS NEWS



## ఐపీఎల్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు

- అభిమానులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు
- టిక్కెట్ల విక్రయంలో పారదర్శకత పాటించాలని ఆదేశం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు

**ఉప్పల్,మహా:** ఐపీఎల్ 18వ సీజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) యాజమాన్యంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్‌ఆర్‌హెచ్ సిబ్బందిని ఆదేశించారు. గత ఏడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని సూచించారు. టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో విక్రయించే ఆహార పదర్థాలు నాణ్యత బాగుండాలని, అధిక రేట్లకు విక్రయించవద్దని చెప్పారు. అనంతరం డ్రెసింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో జరుగుతున్న పనులను ఉపాధ్యక్షుడు దల్జిత సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ కుమార్ తో కలిసి జగన్ మోహన్ రావు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, హెచ్‌సీఏ సీఈఓ సునీల్, ఎస్‌ఆర్‌హెచ్ నుంచి శరవణన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఫైనల్లో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్

## సెమీస్‌లో సౌతాఫ్రికా చిత్తు.. కన్నీటితో ఔట్

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఫైనల్ ప్రత్యర్థి ఎవరో తేలిపోయింది. అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ టైటిల్ పోరుకు దూసుకొచ్చింది. బుధవారం (మార్చి 5) లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో జరిగిన సెమీస్ లో దక్షిణాఫ్రికాను కివీస్ చిత్తు చేసింది. ఐసీసీ నాకౌట్ మ్యాచ్ ల్లో మరోసారి సఫారీ జట్టును బ్యాడ్ లక్ వెంటాడింది. ఆ జట్టు 50 పరుగుల తేడాతో చిత్తయింది. ఆదివారం (మార్చి 9) భారత్, న్యూజిలాండ్ ఫైనల్ జరుగుతుంది.

**రికార్డు స్కోరు**

మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 362/6 స్కోరు చేసింది. రచిన్ రవీంద్ర (108), కేన్ విలియమ్సన్ (102) సెంచరీలతో చెలరేగడంతో ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది. ఛేజింగ్ లో దక్షిణాఫ్రికా 312/9 స్కోరు చేసింది. మిల్లర్ (100 నాటౌట్) సెంచరీ దక్షిణాఫ్రికాను గెలిపించలేకపోయింది. వాండర్ డసెన్ (69), కెప్టెన్ బవుమా (56) హాఫ్ సెంచరీలు ఏ మాత్రం సరిపోలేదు. శాంట్నర్ 3, ఫిలిప్స్ 2, హెన్రీ 2 వికెట్లతో మెరిశారు.

**తేలిపోయిన సఫారీ**

భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు పూర్తిగా తేలిపోయింది. టార్గెట్ కు ఆమడ దూరంలో ఆగిపోయింది. రికిల్టన్ (17) త్వరగానే ఔటైపోయాడు. అయినా బవుమా, డసెన్ కలిసి సఫారీ జట్టును పోటీలో నిలిపే ప్రయత్నం చేశారు. ఈ జోడీ రెండో వికెట్ కు 105 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసింది. 125/1తో దక్షిణాఫ్రికా కోలుకునేలా కనిపించింది. కానీ కివీస్ కెప్టెన్ శాంట్నర్ తన స్పిన్ తో దెబ్బ కొట్టాడు.

**టపటపా వికెట్లు**

శాంట్నర్ స్వల్ప వ్యవధిలో బవుమా, డసెన్ వికెట్లను పడగొట్టి దక్షిణాఫ్రికాను చావుదెబ్బ తీశాడు. అక్కడి నుంచి దక్షిణాఫ్రికా కోలుకోలేకపోయింది. క్లాసెన్ (3), మార్‌క్రమ్ (31), ముల్దర్ (8), యాన్సెన్ (3) పెవిలియన్ కు క్యూ కట్టారు. ఫిలిప్స్ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. మిల్లర్ పోరాటం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగింది. కన్నీటితో దక్షిణాఫ్రికా మరో ఐసీసీ టోర్నీని ముగించింది.

**ఆ ఇద్దరు అదుర్స్**

మొదట విల్ యంగ్ వికెట్ ను పడగొట్టినందుకు సంతోషం కంటే కూడా దక్షిణాఫ్రికాకు బాధే ఎక్కువ మిగిలింది. అందుకు కారణం రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్. ఈ ఇద్దరూ సెంచరీలతో అదరగొట్టారు. పేస్, స్పిన్ అనే తేడా లేకుండా సఫారీ బౌలింగ్ ను ఆటాడుకున్నారు. చక్కటి బ్యాటింగ్ తో మెరిశారు. కివీస్ భారీ స్కోరుకు బాటలు పరిచారు. ఓ వైపు లెఫ్టార్మ్ బ్యాటర్ రచిన్.. మరోవైపు రైటార్మ్ బ్యాటర్ విలియమ్సన్ బౌండరీల వేట కొనసాగించారు.

**సెంచరీల హోరు**

రచిన్, విలియమ్సన్ సెంచరీల మోత మోగించారు. 101 బంతుల్లో రచిన్ 108 పరుగులు చేశాడు. 13 ఫోర్లు, ఓ సిక్సర్ కొట్టాడు. సెంచరీ తర్వాత రచిన్ ఔటైనా.. విలియమ్సన్ దూకుడు కొనసాగించాడు. కేన్ మామ 94 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. 10 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. రచిన్, కేన్ రెండో వికెట్ కు 164 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో టపటపా విలియమ్సన్, టామ్ లేథమ్ (4) వికెట్లు పడగొట్టిన దక్షిణాఫ్రికా.. కివీస్ ను కట్టడి చేసేలా కనిపించింది. కానీ డరిల్ మిచెల్ (49), గ్లెన్ ఫిలిప్స్ (49 నాటౌట్) చెలరేగి జట్టు స్కోరు 360 చేరుకోవడంలో కీ రోల్ ప్లే చేశారు.



## మరో మెగా క్రికెట్ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న

# పాకిస్తాన్

ఛాంపియన్స్ ట్రోఫీ2025 ముగిసిన నెల రోజుల్లోనే పాకిస్తాన్ మరో మెగా క్రికెట్ టోర్నీకి ఆతిథ్యమివ్వనుంది. పాక్ వేదికగా ఏప్రిల్ 4 నుంచి మహిళల వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ జరుగనున్నాయి. ఈ విషయాన్ని ఐసీసీ సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొంటాయి. ఇందులో రెండు జట్లు (ఫైనల్‌కు చేరే జట్లు) ఈ ఏడాది భారత్‌లో జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తాయి. వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో పాకిస్తాన్ సహా బంగ్లాదేశ్, వెస్టిండీస్, ఐర్లాండ్, స్కాట్లాండ్, థాయ్‌లాండ్ జట్లు పాల్గొంటాయి. ఈ టోర్నీ జరిగే తేదీలు, వేదికలను త్వరలోనే ప్రకటింస్తారు. లాహోర్ వేదికగా ఈ టోర్నీ మ్యాచ్‌లన్నీ జరుగుతాయని తెలుస్తుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో భారత్ వేదికగా మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగనుంది. ఈ టోర్నీకి భారత్ సహా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్ నేరుగా అర్హత సాధించాయి. క్వాలిఫయర్స్ ద్వారా పాక్ వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తే భారత్, పాక్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. భారత్ 2013లో కూడా మహిళల వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యమిచ్చింది. నాడు మెజార్టీ మ్యాచ్‌లు ముంబైలో జరగగా.. పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ కటక్‌లో జరిగాయి. కాగా, పాకిస్తాన్ 29 ఏళ్ల తర్వాత ఓ ఐసీసీ టోర్నీకి (ఛాంపియన్స్ ట్రోఫీ2025) ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. పాక్‌లో చివరిగా 1996 పురుషుల వన్డే వరల్డ్‌కప్ జరిగింది. ఈ టోర్నీకి పాక్‌తో పాటు భారత్, శ్రీలంక దేశాలు ఆతిథ్యమిచ్చాయి. అప్పటినుంచి భద్రతా కారణాల రిత్యా పాక్‌లో ఒక్క ఐసీసీ ఈవెంట్ కూడా జరగలేదు. మళ్లీ 29 ఏళ్ల తర్వాత పాక్ ఛాంపియన్స్ ట్రోఫీ2025కి ఆతిథ్యమిస్తుంది. ఈ టోర్నీలో కూడా అన్ని మ్యాచ్‌లు పాక్‌లో జరగడం లేదు. భద్రతా కారణాల రిత్యా భారత్ తమ మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. ఈ టోర్నీలో భారత్ ఇదివరకే ఫైనల్‌కు చేరడంతో ఫైనల్ కూడా దుబాయ్‌లోనే జరుగుతుంది. ఈ టోర్నీలో పాక్ ఒక్క విజయం కూడా సాధించకుండానే గ్రూప్ దశలోనే నిష్క్రమించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com